

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV


STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 06 | సంచిక 191 | ఎడిటర్ : బరిగెల శివ | శనివారం 07, జూన్ 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్

GOVERNMENT OF TELANGANA
HIGHER EDUCATION (UE) DEPARTMENT

Letter No.208/UE/A2/2021 — Dated: 23.09.2021

From:
The Deputy Secretary to Government,
Higher Education Department,
Telangana Secretariat,
Hyderabad.

To:
The Registrar,
Kakatiya University,
Warangal (w.e)

Sir,

Sub:- University Education- Kakatiya University – Representation of the Kakatiya University Part-time Lecturers Association (KUPLA) – Request of certain part time teachers working with full work load for upgradation / conversion as Contractual Lecturers / Academic Consultants – Detailed Report called for - Regarding.

Ref: From Sri B.Vinod Kumar, VC, TSPB, Telangana received vide Endt. No.837/ Min(Edn.), dt:24.08.2021 from the Hon'ble Min. for Edn.

$%$%$

A copy of the reference cited is enclosed herewith and request you to examine the issue as per rules in force and furnish a detailed report along with specific remarks to Government, for further examination in the matter.

Yours faithfully,

for DEPUTY SECRETARY TO GOVERNMENT

Scanned with CamScanner







# వెటిచాకిరి!

## వేతనాలు వెక్కిరిస్తున్నాయి

- కేయూ పార్ట్ టైం అధ్యాపకుల జీవితాలు బాగుపడేనా !
- నిరంతర ఉద్యమాలకు ముగింపు పలికేదెన్నడు
- కంటికి నిద్రలేని రాత్రులు గడుపుతున్న పార్ట్ టైం అధ్యాపకుల జీవితాలు మారేనా !
- కోట్ల రూపాయల ఆదాయాన్ని సునాయాసంగా కొల్లగొడుతున్న అధికారులకు ఇదొకలెక్కనా !
- అనేకసార్లు హామీ ఇచ్చిన అధికారులు అన్యాయం చేస్తూనే ఉన్నారు
- ఒకే ఒక్క అధికారి పార్ట్ టైం ఫైల్ పై పగబట్టి ఆగం చేస్తున్నాడు
- సునాయాసంగా పరిష్కారం కావలసిన సమస్యను జటిలం చేసి వేధిస్తున్నారు
- పార్ట్ టైం అధ్యాపకులకు న్యాయం చేయడానికి అన్ని విధాల నియమాలు సవ్యంగా ఉన్నాయి
- అధికారులరా బహిరంగ చర్చకు రండి బిత్తరబోయే ఆధారాలు చూపిస్తాం
- విశ్వవిద్యాలయ అధికారులనే కాదు ప్రభుత్వాన్ని కూడా బోల్తా కొట్టిస్తున్న ఏకైక అధికారి ! : డాక్టర్ బరిగెల శివ

**హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)**

కాకతీయ విశ్వవిద్యాలయంలో విద్యాబోధనలో వీరత్వం ప్రదర్శిస్తున్న పార్ట్ టైం అధ్యాపకుల జీవితాలు దినదినానికి అగమ్య గోచరంగా మారిపోతున్నాయని డాక్టర్ బరిగెల శివ తీవ్రంగా పరిగణించారు. 2018లో వచ్చిన జీవో నెంబర్ 11 కు అనుకూలంగా 2019లో 42 మంది పార్ట్ టైం అధ్యాపకుల జాబితాను విశ్వవిద్యాలయం లోని అన్ని విభాగాల డీసీల అనుమతులతో సిద్ధపరచిన కేయూ అధికారులు తెలంగాణ రాష్ట్ర విద్య కార్యదర్శి కార్యాలయం నుండి సమాచారం మేరకు కోరబడిన విద్యాశాఖ కార్యదర్శి సర్క్యులర్ నెంబర్ 208కి గాను 2021 లోనే ప్రభుత్వానికి చేరవేసి తగు న్యాయం చేయాలని కోరినప్పటికిని అధికారులు పంపించిన సమాచారంలోపార్ట్ టైం ఉద్యోగులకు న్యాయం జరిగే విధంగా లేనందున నిధులకోరుత వుందని తెలుపడంతో నేటికీ జాప్యం చేయబడుతూ అనేక రకాల ఆటంకాలు,అడ్డంకులు సృష్టించబడుతు న్నాయన్నారు. విశ్వవిద్యాలయాల నియమాల ప్రకారం, ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 11 ఆధారంగా బడ్జెట్ సాంక్షన్ వేకెన్ట్ పోస్టులలో పనిచేస్తున్నఅన్ని విభాగాలు నిర్ధారించిన

- మిగతా 2లో..



**డాక్టర్ బరిగెల శివ**

జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్



## అయ్యా మోడీ జీ..ప్రమోషన్ ఇవ్వండి

కాశ్మీర్ సభలో ఒమర్ ఆసక్తికర వ్యాఖ్యలు

**శ్రీనగర్,జూన్ 6(జై భీమ్ న్యూస్):**

జమ్ముకశ్మీర్‌కు రాష్ట్ర హోదా అంశాన్ని సీఎం ఒమర్ అబ్దుల్లా నేరుగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీసమక్షంలో ప్రస్తావించారు. ఈ సందర్భంగా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. చీనాబ్ బ్రిడ్జి, కత్రా–శ్రీనగర్ వందే భారత్ ఎక్స్‌ప్రెస్ సహా వివిధ అభివృద్ధి కార్యక్రమాలను ప్రధానమంత్రి శుక్రవారం నాడు ప్రారంభించారు. ఆయనతోపాటు–లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా, ఒమర్ అబ్దుల్లా వేదికను పంచుకున్నారు. ఈ సందర్భంగా ఒమర్ అబ్దుల్లా మాట్లాడుతూ.. జమ్ముకాశ్మీర్‌లో అన్ని రైల్వే ప్రాజెక్టుల ప్రారంభోత్సవాల్లో ప్రధానమంత్రితో తాను వేదిక పంచుకోవడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. మొదట అనంతనాగ్ రైల్వేస్టేషన్, ఆ తర్వాత బనిహాల్ రైల్వే టన్నెల్ ప్రారంభోత్సవాల్లో పాల్గొన్నట్లు– చెప్పారు. జమ్ముకాశ్మీర్‌కు రాష్ట్ర హోదా అంశాన్ని ప్రస్తావిస్తూ ఎల్జీ మనోజ్ సిన్హా జూనియర్ స్థాయి నుంచి ప్రస్తుతం ఉన్నతస్థాయికి ప్రమోట్ అయ్యారని, తాను సీఎం స్థాయి నుంచి కేంద్రపాలిత ప్రాంతానికి సీఎంగా డిమోట్ అయ్యానని చమత్కరించారు. 2014లో కాత్రా రైల్వేస్టేషన్ ప్రారంభ మైనప్పుడు ఇదే నలుగురు వ్యక్తులు హాజరయ్యారని.. రైల్వే సహాయ మంత్రి మనోజ్ సిన్హా జమ్ముకాశ్మీర్ ఎల్జీగా ప్రమోట్ అయితే, తాను ఒక రాష్ట్రం సీఎం నుంచి యూటీకి సీఎంగా డిమోట్ అయ్యానని ఒమర్ అబ్దుల్లా అన్నారు. పరిస్థితులు ఇప్పుడు సాధారణ స్థితికి చేరిన విషయం అందరికీ తెలిసిందేనని, జమ్ముకాశ్మీర్‌కు త్వరలోనే ప్రధానమంత్రి తిరిగి రాష్ట్ర హోదా ఇస్తారని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు.



7

## బనకచర్లతో తెలంగాణకు అన్యాయం

ఆమోదయోగ్యం కాదంటూకేంద్రానికి లేఖలు

తెలంగాణ నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి

## రూ.25వేల కోట్ల అవినీతి ఆరోపణల కేసు

బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్‌కు సుప్రీం నోటీసులు

**న్యూఢిల్లీ,జూన్ 6(జై భీమ్ న్యూస్):**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌కు సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. కాంగ్రెస్ సర్కార్‌పై కేటీఆర్ చేసిన రూ.25వేల కోట్ల అవినీతి ఆరోపణల కేసులో సుప్రీం నోటీసు లిచ్చింది. కాంగ్రెస్ నాయకురాలు ఆత్రం సుగుణ దాఖలు చేసిన పిటిషన్‌పై శుక్రవారం సుప్రీంలో విచారణ జరిగింది. జస్టిస్ సంజయ్ కరోల్, జస్టిస్ సతీశ్ చంద్రశర్మతో కూడిన ధర్మాసనం పిటిషన్‌ను విచారించింది. మూసీ ప్రక్షాళన పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం రూ.25 వేల కోట్ల కుంభకోణానికి పాల్పడిందంటూ కేటీఆర్ గతంలో ఆరోపణలు చేశారు. దీంతో కేటీఆర్ చేసిన ఆరోపణలపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ నాయకురాలు ఆత్రం సుగుణ.. ఉట్నూరు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కాంగ్రెస్ నేత ఫిర్యాదుతో కేటీఆర్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. తనపై నమోదైన కేసును కొట్టివేయాలని గతంలోనే కేటీఆర్ హైకోర్టును ఆశ్రయించారు. వాదనలు విన్న హైకోర్టు.. కేటీఆర్‌పై నమోదైన ఎఫ్ఐఆర్‌ను కొట్టి వేస్తూ తీర్పు ఇచ్చింది. అయితే హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ సుగుణ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై శుక్రవారం విచారణ జరుగగా.. పిటిషన్‌పై సమాధానం చెప్పాలంటూ కేటీఆర్‌కు సుప్రీం ధర్మాసనం నోటీసులు జారీ చేసింది.





## రాజన్న కోడెలపై రాజకీయం వద్దు

- 10 ఏళ్ల పాలనలో మీరేం చేశారో చెప్పగలరా?
- గత ప్రభుత్వంలో వేములవాడకి నిధులు ప్రకటించి ఒక్క పైసా కూడా ఇవ్వలేదు?
- మీ వల్లే కోడెలకు నేడు ఈ దుస్థితి కోడెల మృతిపై మేము వెంటనే స్పందించాం
- ఆ ఘటనపై చర్యలు తీసుకున్నాం అయినా, బురద రాజకీయం సరికాదు


రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ

వివరాలు 5లో

జై భీమ్ తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా
Jai Bheem TV STRUGGLE FOR JUSTICE
సామాన్యుడి ఆయుధంగా

# వెట్టిచాకిరి!

మొదటి పేజీ తరువాయి


KAKATIYA UNIVERSITY
WARANGAL-506 009 Telangana

No.359/A2/KU/2024 Date: 24.06.2024

To
The Principal Secretary to Government
Higher Education (UE) Department
Government of Telangana
Dr.B.R.Ambedkar Telangana Secretariat
Hyderabad – 500 022.

Sub: Establishment – Request of Kakatiya University Part-time Lecturers Association (KUPLA) for upgrading / converting the services of part-time lecturers having full work-load (16ppw) as Contractual Lecturers – Request to accord permission – Regarding.

Ref: 1) Your Letter dated 27/09/2014.
2) KU Lr.No.205/A2/KU/2017, dated 25/02/2017.
3) Your Letter No.1157/UE/2017-02, dated 22/07/2017.
4) KU Lr.No.812/A2/KU/2017, dated 04/10/2017.
5) Your Lr.No.TSCHEUM-652/Govt.Corr/OU-Up-gradation of Part-time Lec.19, dated 27/04/2019.
6) KU Lr.No.475/A2/KU/2019, dated 06/07/2019.
7) Your Lr.No.208/UE/A2/2021, dated 23/09/2021.
8) KU Lr.No.89/A2/KU/2022, dated 26/02/2022.
9) KU Lr.No.172/A2/KU/2023, dated 04/04/2023.
10) Your Lr.No.208/A2/KU/2021, dated 23/06/2023.
11) KU Lr.No.582/A2/KU/2023, dated 05/10/2023.
12) Your Lr.No.205/UE/A2/2024, dated 29/02/2024.
13) KU Lr. No.287/A2/KU/2024, dated 16/05/2024.
***


Sir,

Please kindly go through the correspondence being made to you from 2017 onwards vide under reference cited, wherein, you were requested to accord permission for up-gradation / conversion of the services of Part-time Lecturers who are having full work-load (16ppw) in their respective department/subject as contract teachers with payment of monthly remuneration as per the provisions of G.O.Ms.No.11, H.E. (UE) Department, dated 18/04/2018 & G.O.Rt.No.141, HE(UE) Department, dated 01/09/2021.

In this regard, it is brought to your kind notice, there is no recruitment in the university from 2013 onwards, out of 409 budgeted posts sanctioned to this university, at present there are only 83 regular teachers are existing and some of them going to retire during 2024 also. In view of the State Government repeated directions not to make any appointments on either temporary or permanent in teaching and non-teaching staff category without prior permission of the Government vide Govt. Lr.No.1927/UE/A2/2021, dated 24/09/2021 & 20/02/2023, neither the existing part-time teachers having full work-load (16ppw) are not upgraded / converted as Contract Lecturer nor recruited any contract / part-time teacher. Besides this, new self-finance courses were also included in some of the departments wherein the work-load is being taught with the existing regular / temporary teachers with additional work-load on paper-wise remuneration basis.

As per UGC regulations, the work-load of teachers in full employment should not be less than 40 hours of week for 30 working weeks (180 teaching days) in an academic year. It should be necessary for the teacher to be available for at least five (05) hours daily in the university / college. Teachers shall devote at least two (2) hours per day for mentoring of students (minimum 15 students per coordinator) for community development / extra-curricular activities / library consultation / research etc. However, part-time teachers are engaged for limited purpose.

Page No.2


WARANGAL-506 009 Telangana

No.515/A2/KU/2024 Date: 03.09.2024

To
The Principal Secretary to Government
Higher Education (UE) Department
Government of Telangana
Dr.B.R.Ambedkar Telangana Secretariat
Hyderabad – 500 022.

Sub: Establishment – Request of Kakatiya University Part-time Lecturers Association (KUPLA) for upgrading / converting the services of part-time lecturers having full work-load (16ppw) and who placed under budgeted sanction / vacant posts in KU as Contractual Lecturers / Academic Consultants – Regarding.

Ref: 1) Your Letter dated 27/09/2014.
2) KU Lr.No.205/A2/KU/2017, dated 25/02/2017.
3) Your Letter No.1157/UE/2017-02, dated 22/07/2017.
4) KU Lr.No.812/A2/KU/2017, dated 04/10/2017.
5) Your Lr.No.TSCHEUM-652/Govt.Corr/OU-Up-gradation of Part-time Lec.19, dated 27/04/2019.
6) KU Lr.No.475/A2/KU/2019, dated 06/07/2019.
7) Your Lr.No.208/UE/A2/2021, dated 23/09/2021.
8) KU Lr.No.89/A2/KU/2022, dated 26/02/2022.
9) KU Lr.No.172/A2/KU/2023, dated 04/04/2023.
10) Your Lr.No.208/A2/KU/2021, dated 23/06/2023.
11) KU Lr.No.582/A2/KU/2023, dated 05/10/2023.
12) Your Lr.No.205/UE/A2/2024, dated 29/02/2024.
13) KU Lr. No.287/A2/KU/2024, dated 16/05/2024.
14) Representation of KUPLA dated 16/05/2024.
15) KU Lr.No.359/A2/KU/2024, dated 24/06/2024.
16) Joint representation dated 14/08/2024 of certain Part-time teachers, KU.
***

Sir,

In continuation to this office letter under reference 15th ctied, I am sending the revised lists of part-time teachers working with full work-load (16 ppw) in Kakatiya Univeristy by deleting certain teachers who left the university due to employment in other institutions/organizations and also adding some teachers in G.O.Ms.No.11, HE(UE) Department, dated 18/04/2018 from G.O.Rt.No.141, H.E.(UE) Department, dated 01/09/2021 due to availability of budgeted vacant posts in various departments.


I am desired by the Vice-Chancellor once again request you to kindly look into the matter favourably, and to accord permission for conversion of part-time teachers having full work-load as contract teachers with payment of monthly remuneration.

Thanking you,

Yours faithfully,
REGISTRAR

Encl: As stated above.

Copy to:-
1) The Principal Secretary to Govt., Finance & Planning Dept., T.S., Hyderabad.
2) The Secretary to the Vice-Chancellor, KU.
3) The Stack file.


GOVERNMENT OF TELANGANA
HIGHER EDUCATION (UE) DEPARTMENT

Letter No.208/UE/A2/2021 Dated: 23.09.2021

From:
The Deputy Secretary to Government,
Higher Education Department,
Telangana Secretariat,
Hyderabad.

To:
The Registrar,
Kakatiya University,
Warangal (w.e)

Sir,

Sub:- University Education- Kakatiya University – Representation of the Kakatiya University Part-time Lecturers Association (KUPLA) – Request of certain part time teachers working with full work load for upgradation / conversion as Contractual Lecturers / Academic Consultants – Detailed Report called for - Regarding.

Ref: From Sri B.Vinod Kumar, VC, TSPB, Telangana received vide Endt. No.837/ Min(Edn.), dt:24.08.2021 from the Hon'ble Min. for Edn.

$%$%$

A copy of the reference cited is enclosed herewith and request you to examine the issue as per rules in force and furnish a detailed report along with specific remarks to Government, for further examination in the matter.


Yours faithfully,

for DEPUTY SECRETARY TO GOVERNMENT

Scanned with CamScanner

గతంలోని 42 మంది పార్ట్ టైం అధ్యాపకుల లిస్టుతో పాటు గత మాజీ రిజిస్ట్రార్ ఆచార్య మల్లారెడ్డి నిర్ధారించిన మరొక లిస్టు జాబితాతో కాకతీయ విశ్వవిద్యాలయంలో అట్టి సంఖ్య 100కు పైన చేరిపోయిందన్నారు.జీవో నెంబర్ 141 కనుగుణంగా సెల్ఫ్ ఫైనాన్స్ విభాగాలలో పనిచేస్తున్న పార్ట్ టైం అధ్యాపకులకు విశ్వవిద్యాలయ పరిధిలోని సెల్ఫ్ ఫైనాన్స్ విభాగం నుండి జీతాలు చెల్లించే ఆనవాయితీ ఉన్నప్పుడు అట్టి జాబితాలో పనిచేస్తున్న పార్ట్ టైం అధ్యాపకులకు స్వేచ్ఛగా జీతాలు పెంచుకునే అవకాశం విశ్వవిద్యాలయ పరిధిలోనే కలదన్నారు.కాకతీయ విశ్వవిద్యాల పరిధిలోని అన్ని విభాగాలలో సుదీర్ఘకాలం పనిచేసిన ఆచార్యులు పదవి విరమణ పొందినాక ఆయా ఆచార్యుల నియామకం కోసం గతంలో ప్రభుత్వం చేపట్టిన నియామక ప్రక్రియకు అప్పటి విశ్రాంత ఆచార్యుల నియామకం కోసం అప్పటి ప్రభుత్వం బడ్జెట్ తో కూడిన నియమకాలను చేపట్టి ప్రస్తుతం విశ్రాంతి పొందిన ఆచార్యులకు( పెన్షన్స్ )బడ్జెట్ మంజూరు చేస్తుందన్నారు.సరిగ్గా 11 నెంబర్ జీవోకు అనుగుణంగా పనిచేస్తున్న పార్ట్ టైం అధ్యాపకులకు బడ్జెట్ సాకు చూపుతూ తప్పుడు ప్రచారాలు కొనసాగిస్తున్న అధికారులకు గతంలోనే ప్రభుత్వం బడ్జెట్ మంజూరు చేసిన విషయాన్ని ఎందుకు గోప్యంగా ఉంచుతున్నారో అర్థం కావడం లేదన్నారు.విశ్రాంత ఆచార్యుల స్థానంలో పనిచేస్తున్న 11 నెంబర్ జీవోకు అనుకూలంగా అన్ని విభాగాలు నిర్ధారించిన పార్ట్ టైం అధ్యాపకులను తక్షణమే కాంట్రాక్టు అధ్యాపకులుగా పదోన్నతులు కల్పిస్తూ విశ్వవిద్యాలయ పరిధిలోని సమస్యను పరిష్కరించాలని తదుపరి 141 జీవోకు అనుగుణంగా పనిచేస్తున్న పార్ట్ టైం అధ్యాపకులకు న్యాయం చేస్తూ జీవోలో పొందుపరిచిన సారాంశం ఆధారంగా వాళ్లకు తగు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నారు.అన్ని విభాగాలలో పరిమిత వర్కులోడుకు అనుగుణంగా పనిచేస్తున్న పార్ట్ టైం అధ్యాపకులకు తగు న్యాయం చేయాలని ప్రత్యేకించి అడిగారు.మొత్తంగా సుమారు 200 మంది పార్టీ అధ్యాపకులు కేయూలో పనిచేస్తుండగా రెగ్యులర్ ఆచార్యులకు అధ్యాపకులకు కాంట్రాక్టు అధ్యాపకులకు ప్రతి చోట సరితూగే విధంగా విద్యా బోధనలు అందిస్తూ ఎట్టి చాకిరి జీవితాలకు అలవాటు పడిపోయారన్నారు.ఆరు నెలలకు ఒకసారి వచ్చే జీతాలతో కుటుంబాలు ఎలా పోషించుకోవాలని దిగులుతో ,భయాందోళనలతో ఆర్థిక ఇబ్బందులతో, కుటుంబాలను పోషించుకోలేక జీవనాలను కొనసాగించలేక పలు రకాల వేదనలను అనుభవిస్తూ మానసికపరమైన ఇబ్బందులను కోకోల్లలంగా ఎదుర్కొంటున్నారన్నారు.కాకతీయ విశ్వవిద్యాలయంలో కేవలం ఒకే ఒక అధికారి పార్ట్ టైం అధ్యాపకుల జీవితాలను శాసిస్తూ కేయూ పరిధిలో పరిష్కారం కావలసిన సమస్యను తప్పుడు నివేదికలతో ప్రభుత్వా అనుమతులు కోరుతున్నామంటూ జాప్యం చేస్తూ ప్రభుత్వ పెద్దలకు ప్రొవిజన్స్ లేవని తప్పుడు సమాచారం ఇస్తూ అన్యాయానికి పాల్పడుతూ ఉండడమే కాకుండా కేయూ వీసి రిజిస్ట్రార్ లను తప్పుదోవ పట్టిస్తూ నేటికీ సమస్య పరిష్కారం కాకుండా తన ఆధిపత్యాన్ని కొనసాగిస్తుండమే కాకుండా విశ్వవిద్యాలయంలో డబ్బులు లేవని దుష్ప్రచారం కొనసాగిస్తూ పార్ట్ టైం అధ్యాపకుల జీవితాలను శాసిస్తున్నాడన్నారు.తప్పుడు సమాచారాన్ని ప్రభుత్వానికి చేరవేసి వాట్ టైం అధ్యాపకులకు న్యాయం జరగకుండా అడ్డుపడుతున్న అట్టి అధికారిని కఠినంగా శిక్షించాలని పార్ట్ టైం అధ్యాపకుల తరపున ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.కేయూలో ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సుమారుగా 576 మందికి హైయ్యేస్ట్ గా23,500కు పెంచి న్యాయం చేసిన కమిటీ చైర్మన్ జియాలజీ విభాగ ఆచార్యులు మల్లికార్జున్ రెడ్డితో పాటు ప్రస్తుతం విశ్వవిద్యాలయ ప్రిన్సిపల్ ఆచార్య తాళ్లపల్లి మనోహర్,ప్రభుత్వ పాలన శాస్త్ర ఆచార్యులు పెదమళ్ళ శ్రీనివాసరావు,అధ్యాపకులు ఆచార్య వెంకటరామిరెడ్డి ,పార్ట్ టైం అధ్యాపకుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు, వీసీ రిజిస్ట్రార్ సీనియర్ పాలకమండలి సభ్యుల ఆధ్వర్యంలో 2019లో తెలంగాణ ప్రభుత్వం రెగ్యులర్ పాలకమండలి కమిటీని నియమించే వరకువిశ్వవిద్యాలయంలోని అన్ని విభాగాలు నిర్ధారించిన 16 పీరియడ్స్ ఫుల్ వర్క్ లోడ్ కలిగిన 42 మంది బడ్జెట్ కాళీ స్థానంలో పనిచేస్తున్న పార్ట్ టైం అధ్యాపకులతో పాటు ప్రస్తుతం రెగ్యులర్ కోర్సులలో పనిచేస్తున్న వాట్ టైం అధ్యాపకులు, సెల్ ఫైనాన్స్ పార్ట్ టైం అధ్యాపకులను అండర్ వర్క్ లోడ్ పరిధిలో పనిచేస్తున్న పార్ట్ టైం అధ్యాపకులను తక్షణమే కాంట్రాక్టు అధ్యాపకులుగా పరిగణిస్తూ న్యాయం చేయాలని కోరినారు.స్థానిక ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పార్ట్ టైం అధ్యాపకులకు తక్షణమే న్యాయం చేయాలని పలుమార్లు కేయూ అధికారులకు తెలియపరచినప్పటికిని ఒకే ఒక్క అధికారి వీరంగంతో నేటికీ న్యాయం జరగడం లేదన్నారు.పార్ట్ టైం అధ్యాపకులకు న్యాయం జరిగించడానికి అన్ని రకాల నియమాలు అనుకూలంగా ఉన్నప్పుడు న్యాయం చేయడంలో విపరీతమైన జాప్యం చేస్తూ తప్పుడు ప్రచారాలు చేస్తూ అధికారులు పార్ట్ టైం అధ్యాపకులను ఎందుకు వేధిస్తున్నారోబహిరంగంగా వెల్లడించాలనిడిమాండ్ చేశారు.రెగ్యులర్ అధ్యాపకుల పదోన్నతులు, అధికార పదవుల అనుమతులు అత్యంత ఖరీదైన సొమ్ముతో కూడుకొని ఉంటుండగా విశ్వవిద్యాలయ పరిధిలోని నోటిఫికేషన్ జారీ చేస్తూ పదోన్నతులు కల్పిస్తున్న తీరు కేయూ అధికారులకు విశిష్టమైన అవగాహన ఉన్నప్పుడు గతంలో పార్ట్ టైం అధ్యాపకులను అర్హత లేనోళ్లను కొంతమందిని కాంట్రాక్టు అధ్యాపకులుగా పరిగణిస్తూ సంవత్సరాల తరబడి జీతాలు చెల్లిస్తూ ఉండడమే కాకుండా అనధికార హోదాలో అధికార పదవుల్లో కొనసాగిస్తూ తగు న్యాయం చేసిన కేయూ అధికారులకు ప్రస్తుతం పని చేస్తున్న పార్ట్ టైం అధ్యాపకుల జీవితాలను వెలుగులోనికి నడిపించేందుకు ఎందుకు ఇంతటి రాద్ధాంతం చేస్తున్నారన్నారోవెలుగులోనికి రావాలన్నారు.పాలకమండలి సమావేశంలో ఆమోదిస్తే సరిపోయే దానికి ప్రభుత్వానికి పెట్టి సరైన పొంతనలేని సమాచారాలతో పార్ట్ టైం అధ్యాపకుల జీవితాలను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నారన్నారు.స్వయంగా రాష్ట్ర ప్రభుత్వం 10 కోట్ల రూపాయల గ్రాంట్ ను పెంచినప్పుడు పార్ట్ టైం అధ్యాపకులకు న్యాయం చేయడానికి విశ్వవిద్యాలయ అధికారులకు ఇంకేం కావాలని సూటిగా అడిగారు.ప్రస్తుతం కాకతీయ విశ్వవిద్యాలయంలో కొనసాగుతున్న అభివృద్ధి పనుల నిర్మాణం కోసం మొన్నటికి మొన్న 50 కోట్ల రూపాయలను ప్రభుత్వం కేయూకు డెవలప్మెంట్ కార్యాలయానికి మంజూరు చేసిందన్నారు.తెలంగాణ రాష్ట్రంలోనే ఏ విశ్వవిద్యాలయంలో లేని విధంగా కాకతీయ విశ్వవిద్యాలయంలో అన్ని విభాగాలకు అత్యధికంగా ఫీజులు పెంచి వసూళ్లకు పాల్పడుతున్న కేయూ అధికారులు కోర్సుల స్థాయికి మించి ధనవ్యయాన్ని కేయూ ప్రిన్సిపల్, కేయూ రిజిస్ట్రార్ ఫండ్ అకౌంట్లలో, సెల్ ఫైనాన్స్ కార్యాలయ అకౌంట్లో జమ చేయిస్తూ అన్ని కోర్సుల విభాగాల్లో కటోర శ్రమను కొనసాగిస్తున్న పార్ట్ టైం అధ్యాపకుల పనితనం స్థాయికి సమన్యాయం జరిగించకుండా జీతాలు పెంచడంలో అభ్యంతరాలు ఎందుకు సృష్టిస్తున్నారో ఏమిటో ఏమాత్రం పొంతన పడటం లేదన్నారు.ఒక్క అధికారి ఇంతలా శాసిస్తూ ఇంతలా వేధిస్తూ ఇంతలా ఇబ్బందులకు గురి చేస్తూ పార్ట్ టైం అధ్యాపకుల జీవితాలను అంధకారంలోనికి నెట్టేయడం వల్ల తనకు కలిగే లాభమేందో బహిరంగంగా వివరించాలన్నారు.కేయూలో ఎంతటి మేధావైనా పార్ట్ టైం అధ్యాపకులకు చేస్తున్న అన్యాయం పట్ల జై భీమ్ లైవ్ టీవీ ఆధారంగా జై భీమ్ స్టేట్ ప్రతినిధుల సమక్షంలో బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కోట్ల రూపాయల సొమ్మును విశ్వవిద్యాల అభివృద్ధి కోసం కేటాయిస్తుంటే విశ్వవిద్యాలయ అభివృద్ధిలో పార్ట్ టైం అధ్యాపకుల పాత్ర ఎంత గొప్పగా కొనసాగుతుందో అధికారులు ఎందుకు పరిగణించలేకపోతున్నారన్నారు.

దొడ్డి దారిలో ఉద్యోగాలు పొందుకున్న వాళ్లకు లక్షల్లో జీతాలు చెల్లించంగా లేనిది అవినీతి అక్రమాలకు పాల్పడిన పలు ఆచార్య అధ్యాపకులు లక్షల్లో జీతాలు తీసుకోంటుండగా లేనిది పార్ట్ టైం అధ్యాపకులకు న్యాయం చేయాలని కోరుతున్న సమయంలోనే ఎక్కడా లేని అపనిందలను ముందుకు తీసుకొస్తున్నారన్నారు.గతంలో ప్రభుత్వం కోరిన వివరాల ఆధారంగా సర్కులర్ నెంబర్ 208 కి అనుగుణంగా సిద్ధపరచిన జాబితాలతో పాటు గత రిజిస్ట్రార్ ఆచార్య మల్లారెడ్డి వ్యక్తిగతంగా సిద్ధపరచిన జాబితాను సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులలో పనిచేస్తున్న పార్ట్ టైం అధ్యాపకుల జాబితాతో పాటు అండర్ వర్క్ లోడ్ కింద పని చేస్తున్న పార్ట్ టైం అధ్యాపకులకు పూర్తిగా న్యాయం జరిగించే విధంగా విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్యకే ప్రతాపరెడ్డి విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య రామచంద్రం తక్షణమే న్యాయం చేయాలని కోరినారు. స్వయం ప్రతిపత్తిక కలిగిన విశ్వవిద్యాలయంలో సొంత నిర్ణయాలు తీసుకొని సమస్యలు పరిష్కరించే హక్కులు విశ్వవిద్యాలయాల ఆక్ట్ (1) ఆఫ్1991 , ఆక్ట్ (2) 1994 సానుకూలమైన విధంగా సహాయపడుతున్నప్పుడు జీవో నెంబర్ 11 జీవో నెంబర్ 141కి అనుకూలంగా సుప్రీంకోర్టు ఉత్తర్వులు సమాన పనికి సమాన వేతనం చాలా స్పష్టమైన ఆదేశాలు జారీ చేయబడ్డప్పడికిని నేటికీ సమస్యను ప్రభుత్వం వైపు నెట్టివేస్తూ తప్పుడు సమాచారాన్ని ,తప్పుడు ప్రచారాన్ని చేయిస్తూ అధికారులు పార్ట్ టైం అధ్యాపకులను మానసికంగా వేధిస్తూ ఆనందపడుతున్నారు.చాలా కాలం నుండి పరిష్కారం మార్గానికి చేరువైన ఇట్టి సమస్యను దాటివేయకుండా ఎట్టి పరిస్థితుల్లో నైనా అధికారులు సమస్య పరిష్కారం మార్గాన్ని చేసి నిరూపించాలన్నారు.కేయూలో పనిచేస్తున్న పార్ట్ టైం అధ్యాపకులను కాంట్రాక్టు అధ్యాపకులుగా పరిగణిస్తూ జీతాలు చెల్లించడానికి బోలెడంత సొమ్ము ఉందని దానిని తప్పుడు లెక్కల ఆధారాలను చూపిస్తూ అధికారులు ప్రభుత్వాన్ని తప్పుతో పట్టియడమే కాకుండా విశ్వవిద్యాలయాన్ని బదునం చేస్తున్నారన్నారు.పార్ట్ టైం అధ్యాపకులను అన్ని విధాలుగా ఆదుకొని న్యాయం చేయకపోతే పార్ట్ టైం అధ్యాపకులను వెంటాడుతూ వాళ్ళ జీవితాలను శాసిస్తున్న ఆ ఒక్క అధికారిని ఎట్టి పరిస్థితుల్లో వదిలేది లేదన్నారు.ఆ ఒక్క అధికారి అనాలోచిత నిర్ణయం వల్ల కేయూ ప్రతిష్ట పతాక స్థాయిలో దెబ్బతింటుందన్నారు.ప్రతి ఫైల్లో కొరివిలు పెడుతూ విశ్వవిద్యాలయాన్ని పాడు చేస్తున్న అధికారి కేయూ పాలనను అభివృద్ధికి విరుద్ధంగా వెనుకకు నెట్టేస్తున్నారన్నారు.2025/2026 వార్షిక సంవత్సర కేయూ బడ్జెట్ ఇంచుమించు 400 కోట్లకు చేరువగా కేయూలో వెలకట్టలేని విధులు నిర్వహిస్తూ విద్యార్థుల జీవితాలను తీర్చి దిద్దుతున్న పార్ట్ టైం అధ్యాపకులను కాంట్రాక్టు అధ్యాపకులుగా పరిగణిస్తూ న్యాయం చేయడానికి కేయూ అధికారులకు ఎలాంటి ఆటంకాలు సంభవిస్తున్నాయో లిఖితపూర్వకంగా వివరించాలన్నారు.రాబోయే పాలకమండలి సమావేశంలో తీసుకోబోయే నిర్ణయంలో పార్ట్ టైం అధ్యాపకుల జీవితం ముడిపడి ఉందని ప్రస్తుత పాలకమండలి సభ్యులు గుర్తించి అధికార పక్షాన్ని మెప్పించి ఏక పక్ష నిర్ణయంతో సహకారం అందించాలని కోరినారు.


Prof. B. Venkatram Reddy M.Sc., B.Ed., Ph.D., PGDCS
REGISTRAR & Professor of Physics

KAKATIYA UNIVERSITY
Accredited with 'A' Grade by NAAC
Vidyaranyapuri, WARANGAL - 506 009
Telangana - INDIA

(+91) 0870 2438866 (Off), Mobile: 9849171737, Fax : 0870 2438800, email : registrar@kakatiya.ac.in

No. 89 /A2/KU/2022 Date: 26.02.2022

To
The Secretary to Government
Higher Education (UE) Department
Telangana Secretariat
Hyderabad.

Sub: University Education – Representation of the KU Part-time Lecturers Association (KUPLA) – Furnishing of detailed report related to Part-time teachers those who are working with full work-load of 16ppw for up-gradation / conversion as Contractual Lecturers / Academic Consultants / Asst. Professors (Contract) – Reg.

Ref: Your Office Letter No.208/UE/A2/2021, Higher Education (UE) Dept., Dated 23/09/2021.

-o0o-

Sir,

With reference to your letter cited, I am to submit the details of part-time teachers those who are working with full work-load (16ppw) for up-gradation / conversion as Contractual Lecturers / Academic Consultants / Assistant Professors (Contract), as desired by you. Please find enclosed the list of part-time teachers of regular courses.

Yours sincerely,
REGISTRAR

Encl: As stated above.

Copy to: -
1. The Secretary, TSCHE, Masab tank, Hyderabad.
2. The Secretary to Vice-Chancellor, KU.
3. The Stack file.

## బనకచర్ల కోసం టెండర్ల ఆహ్వానం

**ఆర్థిక వనరుల కోసం కేంద్రానికి ప్రతిపాదనలు**
**త్వరగా అటవీ,పర్యావరణ అనుమతులు, డీపీఆర్ ఆమోదం**
**ఉన్నతాధికారులకు సిఎం చంద్రబాబు ఆదేశాలు**

**అమరావతి,జూన్ 6(జై భీమ్ న్యూస్):**

త్వరలో పోలవరం – బనకచర్లకు టెండర్లు ఆహ్వానిస్తామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ప్రాజెక్టు నిర్మాణం నేపథ్యంలో ఆర్థిక వనరుల సమీకరణ కోసం కేంద్ర ప్రభుత్వానికి ఇప్పటికే ఏపీ ప్రతిపాదనలు పంపించిందన్నారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి అటవీ – పర్యావరణ అనుమతులు, డీపీఆర్ ఆమోదం తదితర అంశాలన్నీ అనుకున్న సమయానికి జరగాలని జలవనరుల శాఖ ఉన్నతాధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఈ ప్రాజెక్ట్ నిర్మాణానికి సంబంధించి భూసేకరణకు సైతం సిద్ధంగా ఉండాలని ఆయన సూచించారు. హైబ్రీడ్ యాన్యుటీ– విధానంలో పోలవరం – బనకచర్ల అనుసంధానం ప్రాజెక్టును చేపట్టాలని ఉన్నతాధికారులకు ఆయన వివరించారు. శుక్రవారం రాజధాని అమరావతిలోని సచివాలయంలో జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామా నాయుడుతోపాటు– ఆ శాఖ ఉన్నతాధికారులతో సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఉన్నతాధికారులకు ఆయన కీలక ఆదేశాలు జారీ చేశారు. టెండర్లకు సంబంధించిన రాష్ట్ర స్థాయి సాంకేతిక కమిటీతో డ్రాఫ్ట్ డాక్యుమెంట్ రూపొందించడం, సాంకేతిక నిపుణుల పర్యవేక్షణ అనంతరం టెండర్లు పిలవడం వంటి అంశాలన్నీ జూన్ మాసాంతానికి పూర్తి కావాలని ఆ శాఖ ఉన్నతాధికారులకు సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. జల హారతి కార్పొరేషన్ కింద పోలవరం – బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు నిర్మాణం చేపడుతుండగా.. దీని కోసం స్పెషల్ పర్పస్ వెహికల్ (ఎస్పీవీ) ఇప్పటికే ఏర్పాటు– చేశామన్నారు.మొత్తం ప్రాజెక్టు నిర్మాణానికి రూ.81,900 కోట్ల వ్యయం అవుతుందన్నారు. అందులో 50 శాతం అంటే రూ.40,950 ఈఏపీ రుణంగా పొందాలని నిర్ణయించారు. అలాగే కేంద్ర ప్రభుత్వ గ్రాంట్గా 20 శాతం నిధులు రూ.16,380 కోట్లు– సమకూర్చుకోవాలని.. రాష్ట్ర ప్రభుత్వ ఈక్విటీగా 10 శాతం నిధులు రూ.8,190 కోట్లు–.. హ్యామ్ విధానంలో మరో 20 శాతం నిధులు రూ.16,380 కోట్లు– ఖర్చు చేస్తుందన్నారు. ఈ ఏడాది చివరి నాటికి ఈ ప్రాజెక్ట్ డయాఫ్రమ్ వాల్ నిర్మాణం పూర్తి కావాలని ఆయన ఆదేశించారు.కృష్ణా – గోదావరి డెల్టాకు తక్షణమే నీరు విడుదల చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. తుపాన్ల ముప్పు తప్పేలా పంట కాలం ముందుకు జరగాల్సి ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. 365 రోజులు భూమి పచ్చగా ఉండేలా.. అందుకోసం 3 పంటలు నిరంతరం పండించేలా చర్యలు తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు. బుడమేరులో పూడిక తొలగించాలని.. ఆ క్రమంలో వాగులో నీటి ప్రవాహానికి అడ్డంకులు లేకుండా పూడిక తీత, ముళ్ల కంపలు తొలగించాలని సూచించారు. శాస్త్రీయంగా వాటర్ ఆడిటింగ్ – వాటర్ మేనేజ్మెంట్ జరగాలన్నారు. పిజియో మీటర్లు, సెన్సర్లు కొనుగోలుకు రూ.30 కోట్లు– కేటాయిస్తున్నట్లు– ప్రకటించారు. భూగర్భ జలాలు పెంచడం, రిజర్వాయర్లు నింపడం, జల వనరుల సమర్థ వినియోగం జరిగేలా చూడాలన్నారు. ప్రధానంగా ఈ 3 అంశాలపై దృష్టి సారించాలని ఉన్నతాధికారులకు ఈ సందర్భంగా ఆయన సూచించారు. భూగర్భ జలాల వివరాలతో బులి–టె–న్లు విడుదల చేయాల్సి ఉందని అన్నారు. సీలేరు నీటిని కృష్ణా డెల్టాకు వినియోగించే అంశాన్ని పరిశీలించాలని సూచించారు. ఇక హంద్రీ నీవా మెయిన్ కెనాల్ వైడనింగ్ పనుల్లో వేగం పెంచాలని ఆదేశించారు. వెలిగొండ స్టేజ్ వన్ పనులు 2026 జూన్ నాటికి పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. కేంద్ర ఆర్థిక సాయం కోసం సాస్కిలో పెట్టండన్నారు. శ్రీశైలం ప్రాజెక్టు ప్లంజ్ పూల్ మరమ్మతులకు తక్షణ చర్యలు చేపట్టాలన్నారు. ఒక్క ఏడాది సమృద్ధిగా వర్షాలు కురిసినా.. ఆ నీటితో మూడునాలుగేళ్లు కరువొచ్చినా వాటర్ మేనేజ్మెంట్ జరగాలని ఆయన ఆకాంక్షించారు. క్రాప్ ప్యాట్రన్ మార్చి.. తడి– ఆరుతడి పంటల సాగుకు యాక్షన్ ఎ÷–లాన్ రూపొందించాలని ఆదేశించారు. జల సంరక్షణ కోసం వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్లు నిర్మించాలని అధికారులకు సీఎం చంద్రబాబు కీలక సూచనలు చేశారు.

## చినాబ్ వంతెన కశ్మీర్ పురోగతికి ప్రతిబింబం

**శ్రీనగర్,జూన్ 6(జై భీమ్ న్యూస్):**

చినాబ్ వంతెన ప్రారంభోత్సవం జమ్మూకశ్మీర్ పురోగతికి ప్రతిబింబమని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఎవరు ఎన్ని కుట్రలు పన్నినా.. కశ్మీర్లో అభివృద్ధిని ఆపలేరన్నారు. పహల్గాం ఉగ్రదాడి తర్వాత తొలిసారి కశ్మీర్ లోయలో పర్యటించిన ప్రధాని.. ప్రపంచంలోనే ఎత్తైన బ్రిడ్జిగా నిలిచిన చినాబ్ వంతెనను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు– చేసిన కార్యక్రమంలో మోదీ మాట్లాడుతూ.. పహల్గాం దాడి, ఆపరేషన్ సిందూర్ గురించి ప్రస్తావించారు. ఉగ్రవాదులకు తగిన గుణపాఠం చెప్పామని పునరుద్ఘాటించారు. మన పొరుగు దేశం పర్యాటకానికి, మానవత్వానికి వ్యతిరేకం. మన పర్యాటకాన్ని దెబ్బతీసి పేదల పొట్టగొట్టాలని చూస్తోంది. ఆదిల్ హుస్సేన్ గుర్రం మీద పర్యాటకులను తీసుకెళ్లే పోనీవాలా. తన కుటుంబాన్ని పోషించేందుకు కష్టపడే అతడు.. ఆ రోజు ఉగ్రవాదులతో వీరోచితంగా పోరాడాడు. అతడినీ ఉగ్రవాదులు పొట్టనబెట్టుకున్నారు. ఉగ్రవాదంపై పోరాటంలో వెనక్కి తగ్గేది లేదు. పాక్ కుయుక్తులను భారత్ ఎప్పటికప్పుడు ఎండగడుతూనే ఉంటుందన్నారు.. ఉగ్ర కుట్రలకు దీటుగా బదులిస్తున్నాం. కశ్మీర్లో పర్యాటకాన్ని ధ్వంసం చేయాలని, దేశంలో అల్లర్లు సృష్టించాలని పహల్గాంలో ఉగ్రవాదులు దాడికి పాల్పడ్డారు. అమాయక ప్రజల ప్రాణాలు పొట్టనబెట్టుకున్నారు. దానికి ప్రతీకారంగా ఆపరేషన్ సిందూర్తో మన శక్తి ఏంటో చూపించాం. సరిగ్గా నెల రోజుల క్రితం పొరుగు దేశంలోని ఉగ్ర స్థావరాలను నేలమట్టం చేశాం. పాక్ నాయకత్వానికి నిద్ర లేకుండా చేశాం. ఎన్ని కుట్రలు పన్నినా కశ్మీర్ అభివృద్ధిని అడ్డుకోలేరని మోదీ పునరుద్ఘాటించారు. ఈఫిల్ టవర్ కన్నా ఎత్తైన వంతెనను నిర్మించుకున్నాం. భారత ఇంజినీరింగ్ నైపుణ్యానికి చినాబ్ బ్రిడ్జ్ ఓ ప్రతీక. ఈ వంతెన నిర్మాణంతో ఈ ప్రాంతం పర్యాటక ఆకర్షణగా నిలుస్తుంది. ఈ బ్రిడ్జ్ నిర్మాణంలో ఎన్నో సవాళ్లు ఎదురైనా.. మాతా వైష్ణోదేవి ఆశీర్వాదంతో ఇది సాధ్యమైంది. ఈ రోజుతో భారత రైల్వే నెట్వర్క్తో కశ్మీర్ కూడా అనుసంధానమైంది. ఇక కశ్మీర్ నుంచి కన్యాకుమారి అనేది వాస్తవ రూపంలోకి వచ్చినట్లయ్యింది. ఈ రోజు కోసం అనేక తరాలు ఎదురుచూశాయి. సీఎం ఒమర్ అబ్దుల్లా కూడా 8వ తరగతి నుంచే ఈ ప్రాజెక్ట్ కోసం కలలు కన్నారు. ఇప్పుడు భాజపా ప్రభుత్వం దాన్ని నెరవేర్చిందని ప్రధాని మోదీ తెలిపారు.శతాబ్దాల కలను నెరవేరుస్తూ ప్రపంచంలోనే ఎత్తైన రైల్వే ఆర్చ్ బ్రిడ్జి చీనాబ్ రైల్ బ్రిడ్జిని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శుక్రవారం నాడు ప్రారంభించారు. కట్డా నుంచి కాశ్మీర్కు వెళ్లే వందేభారత్ రైలుకు జెండా ఊపడం ద్వారా వంతెన అందుబాటులోకి వచ్చింది. బ్రిటిషర్ల కాలం నాటి ప్రణాళిక ఇన్నేళ్లకు కార్యరూపం దాల్చిందంటూ ప్రధాని మోదీపై కాశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా ప్రశంసలు కురిపించారు. బ్రిటిషర్లు చేయలేని పని మోదీ చేశారని ఈ సందర్భంగా ఏర్పాటు– చేసిన కార్యక్రమంలో ఒమర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ –ట్రైన్ సర్వీస్ కోసం ఎందరో కలలు కన్నారని, బ్రిటిషర్లు ఆ పని చేయలేకపోయినప్పటికీ ప్రధాని దానిని పూర్తి చేశారన్నారు. ఇప్పుడు కాశ్మీర్ లోయకు యావద్దేశంతో అనుసంధానం జరిగిందని అన్నారు. ఉధంపూర్– శ్రీనగర్–బారాముల్లా రైల్ లింగ్ ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన చినాబ్ వంతెన మోడ్రన్ ఇంజనీరింగ్ అద్భుతంగా నిలిచింది.


## సంపాదకీయం

# పర్యావరణహితంగా అభివృద్ధి సాగాలి !

ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని అట్టహాసంగా జరుపుకున్నాం. ప్లాస్టిక్ నిషేధంపై నేతలంతా ఉపన్యాసాలు ఇచ్చారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని అంతా హితవు చెప్పారు. అసలు ప్లాస్టిక్ కవర్ల ఉత్పత్తిపై నిషేధం విధించే ఆలోచన మాత్రం పాలకులు ఎక్కడా ప్రస్తావించడం లేదు. పర్యావరణ విధ్వంసానికి కారణమైన ప్లాస్టిక్‌ను నిరోధించేందుకు చర్యలు తీసుకోవాలి. అలాగే అందుకు ప్రత్యామ్నా యాలు ఆలోచించాలి. హోటళ్లు, ఇళ్లలో ఆకులతో తయారు చేసే కవరల్ను వాడాలి. అరిటాకులు, మోదుగు, బాదామ్ ఆకులను వినియోగించేలా చేయాలి. ప్రధానంగా పెళ్లిళ్లు, హోటళ్లలో ఈ తరహా ప్రయోగం రావాలి. ఇకపోతే పేరుకుపోతున్న ప్లాస్టిక్‌ను ఏరిపారేసే బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టాలి. తిరుమలలో లడ్డూలను ప్లాస్టిక్ కవర్లలో ఇవ్వకుండా తాటాకు బుట్టలు, తుంగతో చేసిన లేదా జనుముతో చేసిన కవర్లన వాడాలి. ప్రయత్నం చేస్తే ఏదీ అసాధ్యం కాదు. మరోవైపు అతివృష్టి, అనావృష్టి పరిస్థితుల నుంచి బయటపడాలి. నదులను శుభ్రం చేసి, అనుసంధానం దిశగా కార్యాచరణ సిద్దంచేయాలి. నదుల్లో ఎప్పుడూ నీరు అందుబాటులో ఉండేలా చూడాలి. యమునా కాలుష్యంపై ఢిల్లీ ఎన్నికల ముందు రోజూ వార్తలే. ఇప్పుడా విషయమే మరచి పోయారు. పాలకులు ఓటుబ్యాంక్ పథకాలు పక్కన పెట్టి ఇలాంటి వాటిని కూడా ఆలోచించాలి. భవిష్యత్ తరాల కోసం మనమంతా ఇప్పటినుంచే అడుగులు వేయాలి. వర్షాభావ పరిస్థితులు పదేళ్లకోసారి తప్పవని నిపుణులు అంటున్నారు. నైరుతి ప్రవేశించినా నేటికీ తగిన వర్షం జాడలేదు. అడపాదడపా అక్కడక్కడా పడుతున్న వర్షం లెక్కల్లోకి రాదు. వర్షాలు ముఖం చాటేస్తే జలాశయాలు వట్టిపోతాయి. లక్షలాది మంది రైతులు వర్షాలు కురిసి కాలం కలసివచ్చినా పంఇంచిన పంటలకు ధరలు రాక నష్టపోతున్నారు. వర్షాలు పడని సంవత్సరంలో పంటలు ఎండిపోయి నష్టపోతున్నారు. కాలం అయినా గాని, కరువు అయినా గాని రైతుకు మిగిలేది అప్పులే. నిపుణుల సలహాతో వ్యవసాయరంగాన్ని పారిశ్రామిక రంగంగా అభివృద్ధి చేయగలిగితే దేశం ఆర్థికంగా బలోపేతం కాగలదు. గతంలో లాగా వాగులు వంకలు పొంగే పరిస్థితి లేదు. వర్షాల తీరు ఇలాగే ఉంటే నీటి కష్టాలు తప్పేలా లేవు. ఇలాంటి సందర్భాల్లోనే ప్రత్యామ్నాయాలు ఆలోచన చేయాలి. పాలకులకు దూరదృష్టి అవసరం. నదీజలాలలను ఏటా వృధాగా సముద్రంలోకి వదలాల్సిన దుస్థితి నుంచి బయట పడాలి. వాటిని సద్వినియోగం చేసుకునే ప్రయత్నం చేయాలి. నదీ జలాలలను దేశం మొత్తానికి అందేలా...ప్రణాళికలు రూపొందించాలి. నదుల అనుసంధానంపై చర్చించాలి. దీనిపై సమగ్ర నివేదికలు రూపొందించాలి. నిపుణలను నియమించి గంగా,యమున,బ్రహ్మపుత్ర నదులను అనుసంధానించే ప్రక్రియ చేపట్టాలి. ఈ దశలో నీటి సంరక్షణతో పాటు, రైతు సంక్షేమానికి చర్యలు తీసుకునే ప్రణాళికలు ముందుకు సాగాలి. మోడీ తొలినాళ్లలో నదుల అనుసంధానం గురించి మాట్లాడారు. కానీ ఇప్పుడా మాట ఎత్తడం లేదు. ఇకపోతే వర్షాల ద్వారా మనం పాఠాలు నేర్చుకోవాలి. వరదలను నివారించి, నీటిని నిల్వ చేసుకునే పద్దతలను అవలంబించాలి. దేశవ్యాప్తంగా కురుస్తున్న వర్షాలకు వాగులు వంకలు పొంగుతున్న సమయంలో వాటిని జలాశయాల్లోకి మళ్లించేలా ప్రణాళికలు చేసుకోవాలి. ఉన్నకొద్దిపాటు ప్రాజెక్టుల నుంచి నీరు విడుదల చేయడంతో మళ్లీ సముద్రంలోకి నీరు చేరుతోంది. ముందస్తు ప్రణాళికలు లేకపోవడంతో దేశంలో నీటి యాజమాన్యం సరిగా లేదని ఏటా కురుస్తున్న వర్షాలు స్పష్టం చేస్తున్నాయి. దీనికితోడు అనేక జలాశయాల్లో పూడిక పేరుకుని పోతోంది. ఏటేటా వర్షాలతో ఒండ్రు చేరుతోందని నిపుణులు చెబుతున్నారు. గతంలో వరదలకు ఉత్తరాది, దక్షిణాది అన్న తేడా లేకుండా అనేక నదులు ఉప్పొంగాయి. చివరకు మళ్లీ నీరు సముద్రానికి చేరింది. ఈ దుస్థితి పోవాలంటే నీటి యాజమాన్యం అవసరం. ఇప్పటికైనా పాలకులు జాతీయ జలవిధానం రూపొందించాల్సి ఉంది. అలాగే వ్యవసాయంపై కూడా జీతాయ విధానంతో ముందుకు సాగాలి. వ్యవసాయాన్ని లాభసాటి చేసేలా, దిగుబడులు పెంచుకునేలా రైతులను ప్రోత్సహిచేలా చూసుకోవాలి. వివిధ రాష్ట్రాల్లో చెరువులను కబ్జాకోరులు మింగిన పాపానికి ఏటా కురుస్తున్న వర్షాలకు నగరాలు, పట్టణాలు, గ్రామాలు నీట మునిగిపోతున్నాయి. ఇదంతా పాలకుల పాపం కాక మరోటి కాదు. ఈ క్రమంలో గొలుసుకట్టు చెరువులను రక్షించుకోవాలి. పెరుగుతున్న జనాభాను దృష్టిలో పెట్టుకుని కనీసం ఇప్పటి నుంచయినా నీటి అవసరాలను గుర్తించి పొదుపు చేయడం అలవాటు చేసుకోవాలి. వర్షపునీటిని ఒడిసి పట్టుకుని ముందుకు సాగేలా ప్రణాళికలు చేసుకోవాలి. ఇది రాష్ట్రానికి, దేశానికి కూడా వర్తించేలా ఉండాలి. వ్యవసాయ ఉత్పత్తులను పెంచి విదేశాలకు ఎగుమతి చేసే విధంగా సన్నద్ధం కావాలి. ఆర్థికమాంద్యం ముంచుకొస్తున్న వేళ కేంద్రం ఇప్పటి నుంచే చర్యలు తీసుకుంటే ఓ పదేళ్లకు కాని ఆచారణలోకి రాదు. వ్యవసాయరంగం పురోగమిస్తే, ధాన్యం దిగుబడులు తగ్గితే తప్ప భారత ఆర్థికరంగం పురోగ మించదు. ఇప్పటికే వరిధాన్యం ఇబ్బడి ముబ్బడిగా పండించడం వల్ల గోదాముల్లో మగ్గిపోతోంది. వాటిని వాడుకునే విధంగా కార్యక్రమాలు అమలు చేసుకోవాలి. అదేపనిగా వరి పండించకుండా ఇతర పంటలపైనా ప్రోత్సాహం కల్పించాలి. వంటనూనెల కోసం విదేశాలపై ఆధారపడకుండా దేశీయంగా నూనెగింజల ఉత్పత్తులను పెంచుకోవాల్సి ఉంది. ప్రధానంగా అనేకరకాల పప్పు ధాన్యాలు, వంట నూనెల దిగుమతులను పూర్తిగా నిషేధించుకుని, దేశీయంగా పండించుకునేలా వ్యవసాయాన్ని ప్రోత్సహించాలి. కనీసం ఓ పదేళ్ల పాటు వ్యవసాయరంగ ఉత్పత్తులపై దృష్టి సారిస్తే భారతదేశం ఆర్థకంగా మళ్లీ పుంజుకోగలదు. ఆధునిక వ్యవసాయం దిశగా పురోగమించాలి. రోజురోజుకూ నిరుద్యోగం పెరిగడంతో.. ప్రజలు ఉపాధి కోసం ఎదురు చూస్తున్నారు. వారిని వ్యవసాయం వైపు మళ్లించేలా పథకాలు చేపట్టాలి. తక్షణ ఉపాధికి ఇదొక్కటే ప్రత్యామ్నాయం కాగలదు. దీంతో ఆహార ఉత్పత్తులు కూడా పెరగగలవు.

## వంగపెల్లిలో వరుస దొంగతనాలు చేసిన నిందితుని అరెస్టు

**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**



కమలాపూర్ మండలం వంగపల్లి గ్రామంలో వరుస దొంగతనాల కేసును సేదించిన పోలీసులు సుమారు 8 తులాల బంగారం దాని విలువ 7 లక్షల రూపాయలు ఉంటుందని తెలిపిన కాజీపేట్ ఏసిపి ప్రశాంత్ రెడ్డి విలేకరుల సమావేశంలో నిందితుని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

# పత్తి సాగుకే రైతుల మొగ్గు

### సోయాతో నష్టాలు తప్పవన్న భయం

**ఆదిలాబాద్,జూన్6(జై భీమ్ న్యూస్):**

ఆదిలాబాద్ జిల్లాలో ఏటా పత్తి సాగుకే రైతులు మొగ్గు చూపుతున్నారు. ఈ ఏడాది పత్తి పంట సాగు వైపే రైతులు మళ్లీ పరుగులు తీస్తున్నారు. గత అనుభవంతోనే ఈసారి పత్తి పంటను సాగు చేసేందుకు రైతులు అధికంగా ఆసక్తి చూపుతున్నారు.వర్షాధార పంటగా సాగయ్యే పత్తికి జిల్లా వాతావరణం అనుకూలంగా ఉండడంతో పాటు నల్లరేగడి భూముల్లో అధిక దిగుబడులు రావడమే అసలు కారణమని రైతులు చెబుతున్నారు. అధికారులు మాత్రం మిశ్రమ పంటలను సాగు చేస్తేనే మంచి ఫలితా లు వస్తాయని సూచిస్తున్నారు. రైతులు స్వయంగా పత్తి పంటను సాగు చేసిన అనుభవంతోనే ముందుకు సాగుతున్నారు. తొలకరి వర్షాలకే పత్తి పంటను విత్తుతే చీడ పీడల నుంచి తట్టుకుని అధిక దిగుబడులు వస్తాయని పేర్కొంటున్నారు. వాణిజ్య పంటగా పత్తి పంటతో అప్పులు తీరే అవకాశం ఉందని రైతులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. గత కొన్నేళ్లుగా సంప్రదాయ పంటల సాగుతో రైతులకు భారీ నష్టాలు వస్తున్నాయని భావించిన ప్రభుత్వం గత ఏడాది నుంచి పత్తి పంట సాగును ప్రోత్సహిస్తూ వస్తోంది. దీంతో ప్రత్యామ్నాయ పంటలైన సోయా, కంది పంటల సాగు తగ్గుతూ వస్తోంది. పంట చేతికి వచ్చే సమయంలో సోయా, కంది పంటలకు గిట్టుబాటు ధర లేక రైతులు తీవ్రంగా నష్టపోతూ లబోదిబో మంటున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఈ ఏడాది పత్తి పంటనే సా గు చేసేందుకు జిల్లా రైతులు అ ధికంగా ఆసక్తి చూపుతున్నారు. అయితే అధికారులు భావిస్తున్నట్లుగా మిశ్రమ పంటల సాగు విస్తీర్ణం తగ్గి సాగు విస్తీర్ణం గణనీయంగా పెరిగే అవకాశం కనిపిస్తుంది.అంచనాలకు మించిన ధరలుఅంతర్జాతీయ మార్కెట్‌లో ధరల ఎచ్చుతగ్గుల కారణంగా పత్తి పంటకు ధరలు ఉండవని ప్రచారం జరిగినప్పటికీ గతేడు పత్తి పంటల ధరలు అంచనాలకు మించి ధర పలికింది. పంట చేతికి వచ్చినప్పటి నుంచి కొనుగోలు ముగిసే వరకు మద్దతు ధరను మించిన ధరలేదక్కాయి. తెల్ల బంగారం సిరులు కురిపించడంతో ఈ సారి కూడా రైతులు పత్తి పంటపై భారీ ఆశలు పెట్టుకుంటున్నారు. దీంతో ఈ ఖరీఫ్‌లో జిల్లాలో 20వేల ఎకరాలకు పై గా పత్తి పంట సాగు విస్తీర్ణం పెరిగిందని అధికారులే చెబుతున్నారు. ఇప్పటికే రైతులు విత్తనాలను కొనుగోలు చేసి తొలకరి వర్షం కోసం ఎదురు చూస్తున్నారు. ఒక ఏడాది నష్టం వచ్చిన మరో ఏడాది ఆదుకోకపోతుందా అనే భావనతో పత్తి పంటను సాగు చేసేందుకు రైతులు ఎక్కువగా ఆసక్తి చూపుతున్నారు. అయితే ధరలు భాగానే ఉన్న పెట్టుబడి ఖర్చులు మరింతగా పెరిగి పోవడంతో లాభాలు అంతంత మాత్రంగానే వస్తున్నాయని రైతులు వాపోతున్నారు. జిల్లా సాగు భూమి విస్తీర్ణం 5 లక్ష ల 71 వేల ఎకరాలు కాగా ఈ సారి 3లక్షల 95వేల 200 ఎకరాలలో పత్తిపంట సాగయ్యే అవకాశం ఉందని అధికారులు పేర్కొంటున్నారు. ఖరీఫ్ పంటల సాగుకు వ్యవసాయశాఖ అధికారులు ప్రణాళికలను సిద్ధం చేశారు. గతేడా కంటే ఈ ఏడాది సాగు విస్తీర్ణం గణనీయం గా పెరుగనుంది. మూడు నాలుగేళ్లుగా విస్తీర్ణం తగ్గినా గత ఏడాది ధరలు పుంజుకోవడంతో ఈసారి సాగుపై రైతులు ఎక్కువగా ఆసక్తి చూపుతున్నారు.



# ఉపాధిరంగంగా ఫుడ్ ప్రాసెసింగ్

### పటిష్టంగా వ్యవసాయ అనుబంధ రంగం
### ఉపాధి, ఉద్యోగాలకు ఇదే సరైన మార్గం

**న్యూఢిల్లీ,జూన్6(జై భీమ్ న్యూస్):**

వ్యవసాయంరంగం అతిపెద్ద ఉత్పాదక రంగంగా మారేలా ప్రణాళికలు రూపొందించుకోవాల్సిన అసవరం ఉందని వ్యవసాయరంగ నిపుణులు అభిప్రాయ పడుతున్నారు. సస్యవిప్లవానికి నాంది పలికేలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలకు పూనుకోవాల్సిన తరుణమిదేనని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు స్పష్టమైన వ్యవసాయిక విధానం లేకపోవడం రైతుల పాలిట శాపంగా మారిపోయింది. ఫ్రీ మార్కెట్ అనేది ఒక అభూత కల్పన మాత్రమే అయ్యింది. దేశ ఆర్థిక వ్యవస్థ 8నుంచి 9శాతం వరకూ వృద్ధి జరుగుతున్న ప్పటికీ, వ్యవసాయ ఉత్పత్తులు పెరుగుతన్నా రైతుల ఆర్థిక వ్యవస్థ మాత్రం బాగుపడడం లేదు. అవసరం లేకున్నా ఇబ్బడిముబ్బడిగా ఆహారధాన్యాలను దిగుమతి చేసుకోవడం కూడా రైతులకు శాపంగా మారింది. కూలీ కోసం పట్టణాలకు తరలి వెళుతున్న వారిని ఆదరించి వ్యవసాయం వైపు మళ్లించాలని సూచిస్తున్నారు. అలా చేయడంవల్ల ఆధునిక వ్యవసాయరంగం మారగలదని అన్నారు. ఇప్పుడు పండుతున్న పంటలకు కూడా సరైన ప్రాసెసింగ్ యూనిట్లు లేవని అంటున్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు పెంచితే ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయని అంటున్నారు. ఇలాంటి యూనిట్లు పెట్టేవారిని ప్రోత్సహించాలి. బహుళ జాతి కంపెనీలకూ ఎర్ర తివాచీలు పరుస్తున్న ప్రభుత్వాలు రైతులను అనుత్పాదక రంగాలుగా చూస్తున్న తీరు దారుణం కాక మరోటి కాదు. రైతులను ఓటు బ్యాంకుగా చూడకుండా మనకు పట్టెడు అన్నం పెట్టే తల్లిగా చూసుకోవాలి. ఇకపోతే విదేశాల నుంచి నూనెల దిగుమతి వేరుశనగ రైతులకు శరాఘాతంగా మారింది. పంటల విధానంలో శాస్త్రీయ దృక్పథం లోపించడం, సేంద్రియ ఎరువుల బదులు రసాయన ఎరువులు వాడడం వల్ల భూమీ సారం తగ్గుతోంది. ఏ పంటపండించినా గిట్టుబాటు ధరలు లభించడం లేదు. దీనికి తాజా ఉదాహరణ కంది, మిర్చి పంటలే. రైతులని కాపాడుకుని, వ్యవసాయాన్ని పండగ చేస్తామంటున్న ప్రభుత్వాలు ఆ దిశగా అడుగులు వేయాలి. చిత్తశుద్ధితో పనిచేసే వ్యవస్థను రూపొందించాలి. ఈ ఆధునిక ఆర్థిక వ్యవస్థలో రైతుల సమస్యలు మరింత జఠిలం అవుతున్నాయే తప్ప పరిష్కారం కావడం లేదు. వంటనూనెల మిల్లలును దేశీయంగా రూపొదించి, మన నూనెలను మనమే వాడగలిగేలా చేయాలన్నారు. కల్తీలు కూడా రైతును కాటేస్తున్నాయి. మన అసవరాలకు సరిపడా కందులు, మిరప, ఇతర పంటలను రైతులు చెమటోడ్చి పండించినా వాటిని కొనుగోలు చేయడం లేదు. ఇతర దేశాల నుంచి ఆహార ధాన్యాల దిగుబడి తక్షణం ఆగిపోవాలని అన్నారు. అప్పుడు మన అసవరాలకు అనగుణంగా పంటల విధానం వస్తుందని అన్నారు. దేశీయంగా ఉపాధి అవకాశాలు పెంచుకుంటూ.. ఉత్పత్తి రంగాలకు ఊతమిచ్చేలా సాగాల్సి ఉంది. అందుకు ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను పెంచుకోవాల్సి ఉంది. మరోవైపు ప్రతి సంవత్సరం వేలాది మంది రైతులు పట్టణాలకు వలస వెళ్ళి దినసరి కూలీలుగా మారుతున్నారు. చిన్నాచితక వ్యాపారాలతో తోపుడు బళ్లు నడుపుతున్నారు. వ్యవసాయ భూమి లేని కూలీలు కౌలుకు తీసుకొని నష్టాలపాలయి బ్రతుకునీడ్చ లేక,అవమానం భరించలేక, చివరికి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఇప్పుడు అనేకమంది మళ్లీ వ్యవసాయం వైపు మళ్లుతున్నారు. వారి శక్తి సామర్థ్యాలను ఉపయోగించుకునేలా చేయాలి. ఈ క్రమంలో విదేశాలకు భారీగా ఎగుమతి చేసేలా పంటలు పండించగలగాలి. దీంతో మనకు విదేశీమారకం కూడా ఆదా కాగలదు. అలా పంటలు పండించే సత్తా మన రైతాంగానికి ఉందని గుర్తుంచుకోవాలి. మన రైతులనే ప్రోత్సహించి మన పంటలనే కాపాడుకునేలా రైతాంగ విధానాలు వస్తే తప్ప వారు బతికి బట్ట కట్టేలా లేరు. రైతుల సమస్యలను పట్టించుకునే దిశగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కీలక నిర్ణయాలు తీసుకోవాలి. ఏటా ఒక విధానంగా గాకుండా, రుణ మాఫీలు అవసరం లేని విధంగా రైతులు స్వయం సమృద్ధిగా ఎదిగేలా చేయాలి.

## నిజాయితీగా సేవాలందించాలి





**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

నిజాయితీ ప్రజలకు సేవాలందించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని రాయపర్తి పోలీస్ స్టేషన్ నూతన ఎస్ఐగా నేడు భాధ్యతలు చేపట్టిన ఎం. రాజేందర్ శుక్రవారం పోలీస్ కమిషనర్ ను మర్యాదపూర్వకంగా కలుసుకొని పూల మొక్కను అందజేశారు. ఈ సందర్బంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు సమ న్యాయం అందించే విధంగా విధులు నిర్వహించాలని సీపీ నూతన ఎస్ఐకి తెలిపారు

## మిల్స్ కాలనీ నూతన ఇన్స్పెక్టర్గా బొల్లం రమేష్

**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధి మిల్స్ కాలనీ ఇన్స్ స్పెక్టర్ గా బొల్లం రమేష్ ను నియమిస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఉత్తర్వులు జారీ చేశారు.



ORDER

Sub : Warangal Police Commissionerate - Transfer and posting of Sri Bollam Ramesh, Inspector of Police to SHO, Mills Colony PS - Orders -Issued- Regarding.

Ref : 1.Proceedings C.No. 20/A1/Tra/IGP/MZ-I/PEB-17/2025, M.Z.O.No. 175/2025, dated 04.06.2025 of Inspector of General of Police, MZ-I, Telangana, Hyderabad.
2. PEB C.No.03/A1-PEB/2025, dt.06-06-2025 of Commissioner of Police, Warangal.

*****

In pursuance of the orders issued vide reference 1st cited, Sri Bollam Ramesh, Inspector of Police is transferred and allotted to Warangal Commissionerate and reported in this unit on 06.06.2025. Consequent on his report he is posted as SHO, Mills Colony PS in the existing vacancy with immediate effect on administrative grounds vide reference 2nd cited above.

The ACsP – CSB and Warangal are requested to take necessary action accordingly and relieve the above Inspector immediately with instructions to report at his new places of posting and intimate the date of relief and joining reports to this Office.

## ఖరీఫ్ ప్రణాళిక సిద్దం

### సబ్సిడీపై విత్తనాల సరఫరా

**గుంటూరు,జూన్6(జై భీమ్ న్యూస్) :**

ఈ ఏడాది ఖరీఫ్‌లో సాధారణ సాగు విస్తీర్ణం జరుగుతుందని వ్యవసాయ శాఖ అంచనా వేస్తోంది. ఈ మేరకు ఖరీఫ్ ప్రణాళికలను వ్యవసాయ అధికారులు సిద్ధం చేశారు. తొలకరి జల్లులు కురవగానే వరిసాగు చేసే పొలాల్లో పచ్చి రొట్టె ఎరువు సాగు చేయాలని వ్యవసాయ శాఖ రైతులకు సూచిస్తోంది. గ్రామాల్లో వ్యవసాయ సదస్సులు నిర్వహించి పంటల సాగుపై వ్యవసాయ అధికారులు సూచనలు చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. సబ్సిడీపై రైతులకు పచ్చిరొట్ట ఎరువు సాగుకు విత్తనాలు పంపిణీ వ్యవసాయ శాఖ చేపట్టింది. పిల్లి పెసర, జనుము, జీలుగ విత్తనాలు సబ్సిడీపై పంపిణీ చేస్తున్నట్లు వ్యవసాయ శాఖ అధికారి ఒకరు తెలిపారు. ఖరీఫ్ సీజన్ పంటల సాగుకు అన్నదాతలు దుక్కులు దున్ని పొలాలను సిద్ధం చేస్తున్నారు. తొలకరి జల్లులు కురవగానే సాగు ఆరంభించేందుకు అన్నదాతలు విత్తన సేకరణలో నిమగ్నమయ్యారు. కోటి ఆశలతో రైతులు పంటల సాగుకు సమయత్తమయ్యారు.గత ఏడాది పంటల సాగు ఆశాజనకంగా ఉంది. సకాలంలో వర్షాలు కురవటం, సాగర్ జలాశయం నిండటంతో వరి, పత్తి, మిరప ప్రధాన పంటలు విస్తృతంగా సాగయ్యాయి. ఈ ఏడాది కూడా సకాలంలో వర్షాలు కురవాలని రైతులు వరుణుడిని ప్రార్థిస్తున్నారు. రుతుపవనాలు ప్రభావంతో మే నెలాఖరుకే వర్షాలు మొదలయ్యాయి. అయితే మధ్యలో మళ్లీ వారం రోజుల గ్యాప్ వచ్చింది.ఈయేడు భార వర్షపాతం నమోదు అవుతుందని వాతావరణశాఖ వెల్లడించింది. గత ఏడాది జిల్లా అంతట పంటల సాగు ఆశాజనకంగా ఉంది. ఖరీఫ్, రబీ సీజన్‌లలో సాధారణ విస్తీర్ణంలో 90 శాతానికి పైగా ఒక్క ఖరీఫ్‌లో పంటలు సాగు అయ్యాయి. గత ఖరీఫ్‌లో వరి, మిరప సాగు గణనీయంగా పెరిగింది. రబీలో కూడా విస్తృతంగా వరి సాగు చేశారు. పత్తి, అపరాల పంటల సాగు గత ఏడాది గణనీయంగా తగ్గింది. సకాలంలో వర్షాలు కురవటంతో గత ఏడాది జూన్ నెలాఖరుకు పత్తి సాగు ప్రారంభమైంది. ఈ ఏడాది పత్తి, మిరప, వరి విత్తనాలను పంపిణీ చేయాలని వ్యవసాయ శాఖ నిర్ణయించింది. వర్షాలు కురవగానే పత్తి సాగు చేసేందుకు రైతులు సిద్ధమయ్యారు. ఈ పరిస్థితి కానరావడం లేదు. పత్తి, మిరప విత్తనాలు పంపిణీ చేయాలంటే విత్తన ఒప్పందం తప్పనిసరి. ఈ పక్రియ ఇంకా ఒక కొలిక్కిరాలేదు. దీంతో విత్తన పంపిణీ జరుగుతుందా లేదా అనే సందేహాలు నెలకొన్నాయి. వరి విత్తనాలు కూడా పంపిణీపై ఇంకా స్పష్టత రాలేదు. డిమాండ్‌కు తగ్గట్టుగా ఏపీ సీడ్స్ వద్ద విత్తన నిల్వలు లేవు. విత్తన డిమాండ్‌పై మండలాల వారీగా వ్యవసాయ అధికారులు నివేదికలు సిద్ధం చేశారు. విత్తన సమస్యలు రైతులను వెంటాడే పరిస్థితులు ఏర్పడే అవకాశాలు ఉన్నాయి. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు విత్తన నిల్వలపై దృష్టి సారించాలి. అన్నదాతలు వ్యవసాయ పనులు మొదలు పెట్టారు. వీరి ఆత్రుతను విత్తనాలు వ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నారు. డిమాండ్ ఉన్న ప్రత్తి విత్తనాల ప్యాకెట్‌ను అధిక ధరలకు విక్రయిస్తున్నారు. దీంతో రైతులు అదే బీటీ విత్తనం కొనుగోలుకు మక్కువ చూపుతున్నారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE
Jai Bheem

# బెంగళూరు పోలీస్ కమిషనర్ దయానంద్ సస్పెన్షన్

**ప్రభుత్వ చర్యను ఖండిస్తూ అంబేద్కర్ ఫోటో పట్టుకుని హెడ్ కానిస్టేబుల్ నిరసన**



**బెంగళూరు జై భీమ్ న్యూస్ :**

బెంగళూరు నగరంలోని మడివాలా పోలీస్ స్టేషన్ కు చెందిన ఒక హెడ్ కానిస్టేబుల్ రాజ్ భవన్ కు వెళ్లి బెంగళూరు పోలీస్ కమిషనర్ బి. దయానంద్ ను సస్పెండ్ చేస్తూ ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను నిరసిస్తూ నిరసన తెలిపారు. హెడ్ కానిస్టేబుల్ నరసింహరాజు ప్రభుత్వ చర్యను ఖండిస్తూ గవర్నర్ కు ఫిర్యాదు చేయడానికి వెళ్లారు. ఈ సమయంలో ఆయన అంబేద్కర్ ఫోటో పట్టుకుని నల్ల బ్యాండ్ ధరించి రాజ్ భవన్ ముందు నిరసన తెలిపారు. పోలీసు అధికారుల సస్పెన్షన్ ఉత్తర్వులను రద్దు చేయాలని ఫిర్యాదులో ఆయన పేర్కొన్నారు. ఇది పోలీసు శాఖకు నైతిక స్థైర్యాన్ని ఇవ్వాలి. ఆయనను విధానసౌధ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. బుధవారం ఆర్‌సిబి విజయోత్సవ వేడుకల్లో జరిగిన తొక్కిసలాటలో పదకొండు మంది అభిమానులు మరణించారు. విధానసౌధ మరియు చిన్నస్వామి స్టేడియం సమీపంలోని కాలిబాటపై ప్రజలు సంబరాలు చేసుకోవడానికి గుమిగూడారు. జనసమూహం కారణంగా తొక్కిసలాట జరిగింది. ఈ సంఘటనకు సంబంధించి బెంగళూరు పోలీస్ కమిషనర్‌తో సహా ఐదుగురు పోలీసు అధికారులను ప్రభుత్వం గురువారం సస్పెండ్ చేసింది. సస్పెండ్ చేసిన వారిలో బెంగళూరు పోలీస్ కమిషనర్ బి. దయానంద్, అదనపు కమిషనర్ వికాస్ కుమార్, సెంట్రల్ డీసీపీ శేఖర్ టెక్కన్నవర్, ఏసీపీ బాలకృష్ణ, ఇన్‌స్పెక్టర్ గిరీష్‌లను సస్పెండ్ చేశారు.

# హన్మకొండ తహసీల్దార్ శ్రీపాల్ రెడ్డి గుండెపోటుతో మృతి

**తహసీల్దార్ కుటుంబాన్ని భౌతిక ఖాయానికి నివాళులర్పించిన జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, స్థానిక ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డిలు**





**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

శుక్రవారం రోజు ఉదయం గుండె పోటుతో పరమపదించిన హనుమకొండ మండల తహసీల్దార్ కర్ర శ్రీపాల్ రెడ్డి భౌతిక ఖాయానికి పూలమాల వేసి నివాళీలు అర్పించిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య, అడిషనల్ కలెక్టర్, తహసీల్దార్ లు, అధికారులు. విధి నిర్వహణలో నిత్యం ప్రజల పక్షాన నిబద్ధతతో పనిచేసిన శ్రీపాల్ మరణవార్త చాలా బాధాకరమని ఎమ్మెల్యే నాయిని విచారం వ్యక్తం చేశారు. శ్రీపాల్ రెడ్డి కుటుంబ సభ్యులు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, పలు శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య

**త్యాగానికి ప్రతీక బక్రీద్ పండుగ**

**వరంగల్ జిల్లా జై భీమ్ న్యూస్**



వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముస్లిం సోదర, సోదరీమణులకు ఈద్ ఉల్ అధా (బక్రీద్ )పండుగ శుభాకాంక్షలు తెలిపారు. త్యాగం, సహనం బక్రీద్ పండుగ ఇచ్చే సందేశాలన్నారు. "దైవ ప్రవక్త ఇబ్రహీం మహోన్నత త్యాగాన్ని స్మరించుకుంటూ.. ఈ పండుగ జరుపుకొంటారన్నారు. భక్తి భావం, విశ్వాసం, కరుణ, ఐక్యతకు సంకేతమైన ఈ పండుగను భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకోవాలన్నారు. ఈ పండుగ సోదర భావం, ఐక్యతకు ఆదర్శంగా నిలుస్తుంది" అని అన్నారు. అల్లాహ్ ఆశీస్సులు ప్రజలందరికీ ఎల్లప్పుడూ ఉండాలని అభిలషించారు. అల్లా దయతో ప్రజలు సుభిక్షంగా ఉండాలని ప్రార్థిస్తున్నానని వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య పేర్కొన్నారు.

# నకిలీ పురుగు మందులు, విత్తనాలు విక్రయిస్తున్న ముఠాలు అరెస్టు

**హనుమకొండ: (జై భీమ్ న్యూస్)**

రెండు వేర్వేరు సంఘటనల్లో అమాయక వ్యవసాయదారులను లక్ష్యంగా చేసుకోని ప్రముఖ కంపెనీల పేర్లతో పాటు గడువు తీరిన పురుగు మందులు, నకిలీ విత్తనాలు విక్రయిస్తున్న రెండు ముఠాలకు చెందిన ఏడుగురిని ప్రస్తుతం టాస్క్‌ఫోర్స్ మరియు పరకాల, గీసుగొండ పోలీసులు సంయుక్తంగా అరెస్టు చేశారు. ఈ రెండు ముఠాల నుండి పోలీసులు సుమారు 63లక్షల 62వేల రూపాయల విలువ గల నకిలీ, కాలం తీరిన పురుగు మందులు, 166 కిలోల నకిలీ విత్తనాలు, 8వందల లీటర్ల గడ్డి మందుతో పాటు, నకిలీ పురుగు మందుల తయారీకి అవసమయిన సామగ్రితో పాటు ఏడు సెల్ ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో 1) జయదీప్ గౌతమ్, వయసు 33, మేడ్చల్ మల్కాజిగిరి, 2) ముద్దంగుల ఆదిత్య ,వయసు 32, మోహిదీపట్నం హైదరాబాద్, 3) మాచబోయిన తిరుపతి, వయసు 35, నాగారం గ్రామం పరకాల మండలం. 4) అన్నం కుమారస్వామి ఇవయసు 42, పాపయ్యపల్లి చేల్పూర్ గ్రామం ములుగు ఘన్‌పూర్ మండలం. 5.బెరి రెడ్డి మర్రి రెడ్డి, వయస్సు 42, ఎల్కతుర్తి హవేలీ,గీసుగొండ మండలం,వరంగల్ జిల్లా, 6.తుమ్మ గుండ్ల సందీప్ రెడ్డి, వయస్సు 37, సంగారెడ్డి జిల్లా, 7.తుమ్మగుండ్ల విజయ్ జోసెఫ్, వయస్సు 36, సంగారెడ్డి జిల్లాకు చెందిన వారిగా పోలీసులు గుర్తించారు. ఈ అరెస్టుకు సంబంధించి వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ వివరాలు వెల్లడిస్తూ..పోలీసులకు అందిన పక్కా సమాచారం మేరకు టాస్క్‌ఫోర్స్ మరియు పరకాల పోలీసులు,వ్యవసాధికారులు సంయుక్తంగా కలిసి ప్రధాన నిందితుడు నాగారం చెందిన మాబొయిన తిరుపతి ఇంటిపై పోలీసులు దాడి చేసి నకిలీ, కాలం తీరిన పురుగు మందులను పోలీసులు స్వాధీనం చేసుకొని నిందితుడిని పోలీసులు విచారించగా నిందితుడు ఇచ్చిన సమచారంతో పోలీసులు హైదరాబాద్‌లో మోహిదీపట్నం ప్రాంతంలో నకిలీ పురుగు మందులు తయారు చేస్తున్న గొదాంపై దాడి చేసి పోలీసులు సుమారు 57లక్షల 44వేల రూపాయల నకిలీ,కాలం తీరిన పురుగు మందులను స్వాధీనం చేసుకోవడంతో పాటు జయదీప్ గౌతం, ఆదిత్య,కుమార స్వామిలను పోలీసులు అరెస్టు చేసారు. మరో సంఘటనలో పోలీసులకు అందిన సమాచారంతో గీసుగొండ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎల్కతుర్తి హవేలీ ప్రాంతంలో బెరి రెడ్డి మర్రి రెడ్డి ఇంటిపై దాడి చేసి ఒక కిలో నకిలీ విత్తనాలను స్వాధీనం చేసుకొని నిందితుడిని పోలీసులు విచారించగా నిందితుడు ఇచ్చిన సమాచారం సంగారెడ్డి జిల్లా చింతల చేరువు గ్రామానికి



చెందిన తుమ్మగుండ్ల సందీప్ రెడ్డి, తుమ్మగుండ్ల విజయ్ జోసెఫ్ ఇండ్ల సుమారు 6లక్షల 18వేల రూపాయల విలువ గల 166 కిలోల నకిలీ విత్తనాలతో పాటు 8వందల లీటర్ల గడ్డి మందును పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు పోలీస్ కమిషనర్ వెల్లడిరచారు. నిందితులను పట్టుకొవడంలో ప్రతిభ కనబరిచన టాస్క్‌ఫోర్స్ ఏసిపి మధుసూధన్, పరకాల, మామూనూర్ ఏసిపి వెంకటేష్ లు సతీష్ బాబు, ఇన్స్‌స్పెక్టర్లు బాబులాల్,సార్లరాజు,రంజిత్, పరకాల ఇన్స్‌స్పెక్టర్ క్రాంతి కుమార్, ఏఏఓ సల్మాన్ పాషాతో పాటు, టాస్క్‌ఫోర్స్,పరకాల పోలీస్ స్టేషన్లకు చెందిన ఎస్.ఐలు, ఇతర పోలీస్ సిబ్బందిని పోలీస్ సిబ్బందిని పోలీస్ కమిషనర్ అభినందించారు. ఈ సమావేశంలో ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్, వ్యవసాయాధికారులు పాల్గొన్నారు.

# కాకతీయ యూనివర్సిటీలో పిడిఎస్‌యు రౌండ్ టేబుల్ సమావేశమును అడ్డుకున్న పోలీసులు

**మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలి**
**పౌర హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ లక్ష్మణ్ డిమాండ్**

**కేయూ క్యాంపస్: (జై భీమ్ న్యూస్)**

మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని ఆపరేషన్ కగార్ నుఆపివేయాలని కేంద్ర ప్రభుత్వం కాల్పుల విరమణ ప్రకటించాలని కోరుతూ ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పి డి ఎస్ యు ఆధ్వర్యంలో కాకతీయ యూనివర్సిటీ ఫార్మసీ బిల్డింగు లో తలపెట్టిన రౌండ్ టేబుల్ సమావేశాన్ని పోలీసులు అడ్డుకున్నారు. ఉదయం 10 గంటలకు ప్రారంభం జరిగే రౌండర్ సమావేశానికి హాజరవడానికి వివిధ ప్రజా సంఘాల రాష్ట్ర జిల్లా నాయకులు వచ్చారు . సమావేశం జరగకుండా ముందస్తుగా పోలీసులు ఫార్మసీ బిల్డింగ్ కువచ్చి కార్యక్రమం నిర్వహిస్తున్న పి డి ఎస్ యు ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి మర్రి మహేష్ ను పిలిచి రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించవద్దని మీకు పర్మిషన్ లేదని అనడంతో ఆయన యూనివర్సిటీ రిజి స్టార్ ద్వారా అనుమతి పొందామని తెలిపినప్పటికీ సమావేశమును జరుగ నివ్వ ఇవ్వలేదు .ఫార్మసీ బిల్డింగు కు హనుమకొండ ఏసిపి యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ సిఐ హనుమకొండ సీఐ తదితర అధికారులు వచ్చి సమావేశం ను జరగనివ్వమని చెప్పారు. ఇక చేసేది లేక వచ్చిన వివిధ ప్రజా సంఘాల నాయకులు బయటికి వచ్చేసారు. అనంతరం యూనివర్సిటీ ప్రిన్సిపల్ ఆఫీస్ నుండి ఫస్ట్ గేట్ వరకు నిరసన ర్యాలీ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పౌర హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ లక్ష్మణ్ మాట్లాడుతూ మధ్య భారతంలో శాంతియుత వాతావరణం ఏర్పాటు చేయాలని




మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని పి డి ఎస్ యు ఆధ్వర్యంలో జరిగే రౌండ్ టేబుల్ సమావేశం అడ్డుకోవడం ప్రజాస్వామ్య విరుద్ధమని అన్నారు .మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న రాజ్యాంగ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్తంగా రాజకీయ పార్టీలు పౌర ప్రజాస్వామిక సంఘాలు అనేక కార్యక్రమాలు చేస్తున్నాయని రాష్ట్రంలో ఇటీవల జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కూడా పాల్గొన్నారు .ఇప్పుడు ఒక విద్యార్థి సంఘం నిర్వహించే ఈ సమావేశాన్ని ఎందుకు అడ్డుకున్నారని ఆయన ప్రశ్నించారు .సమావేశం నిర్వహించే గదికి పోలీసులే తాళవేశారని ఇది ఎంతవరకు సమంజసం అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ద్వంద విధానాలు అమలు చేస్తున్నదని గత టిఆర్ఎస్ ప్రభుత్వ విధానాలకు రేవంత్ రెడ్డి ప్రభుత్వ విధానాలకు తేడా ఏమీ లేదని ఇకముందు ఇలాంటి పద్ధతి అనుసరిస్తే గత ప్రభుత్వాలకుపట్టిన గతే పడుతుందని ఆయన హెచ్చరించారు. ఇప్పటికైనా మోడీ ప్రభుత్వం కాల్పుల విరమణ ప్రకటించి మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని ఎన్కౌంటర్ హత్యలను ఆపేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో పౌర హక్కుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాణి నాయకులు జయంత్ టీపీఎఫ్ రాష్ట్ర నాయకులు బి రమాదేవి పిడిఎస్యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి నాగరాజు న్యూడెమోక్రసీ గ్రేటర్ వరంగల్ కమిటీ కార్యదర్శి రాచర్ల బాలరాజు పి డి ఎస్ యు రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు బండి కోటేశ్వరరావు భారత్ బచావో నాయకులు వెంగల్ రెడ్డి ప్రవీణ్ పిడిఎస్యు ఉమ్మడి జిల్లా అధ్యక్షులు అజయ్ డి ఎస్ ఏ నాయకులు శివ ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గంగుల దయాకర్ ఎలకంటి రాజేందర్ ఉదయ్ సింగ్ చార్వాక బాసిరెడ్డి జనగాం కుమార్ స్వామి హరిబాబుతోపాటు ఇతర విద్యార్థి సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వాస్తవ జీవిత సమస్యలను లోతుగా అర్థం చేసుకోవడమే నిజమైన పరిశీలన

**డాక్టర్ ఎం స్వర్ణలత అసోసియేట్ ప్రొఫెసర్**

**వరంగల్ జై భీమ్ న్యూస్**

కాకతీయ యూనివర్సిటీ రాజనీతి శాస్త్ర విభాగంలో విభాగ అధిపతి డాక్టర్ సంకినేని వెంకటయ్య ఆధ్వర్యంలో ఈరోజు జరిగిన పరిశోధకుల అవగాహన తరగతులలో భాగంగా ప్రధాన వక్త గా పాల్గొన్న డాక్టర్ స్వర్ణలత అసోసియేట్ ప్రొఫెసర్ పరిశీలనలో నమూనా పద్ధతుల మీద చర్చిస్తూ పరిశోధకునికి ఈ పద్ధతి చాలా అవసరమని ఎక్కువ జనాభా నుండి తన కావలసిన కొద్దిమందిని తీసుకొని పరిశీలన చేయాలి ఆ క్రమంలో ఈ కొద్ది మంది అభిప్రాయమే మొత్తం మంది అభిప్రా యంగా తీసుకోవచ్చు దీని ప్రధానమైన ఉద్దేశం ప్రతినిధిగా చూపగల శాంపిల్ ని ఎన్నుకోవడం, పక్షపాతం లేకుండా ఫలితాలు రాబట్టడం, నమూనా పద్ధతి ప్రకారం సమగ్ర జనాభా అంచనాలు వేయటం ఈ రకంగా పరిశోధకుడు ముఖ్యంగా ఈ నమూనాను రెండు రకాల తీసుకోవచ్చు ఈ నమూనాలో ప్రతి ఒక్కరిని ఎంపిక చేసుకోవచ్చు లేదా తన పరిస్థితిని బట్టి కొంతమందిని ఎంపిక చేసి ఫలితాలు రాబట్టొచ్చు పరిశోధకుడు యాదృచ్ఛికంగా కానీ ఒక పద్ధతి ప్రకారం క్రమ పద్ధతిలో కొన్ని గుంపులలో అనేక రకాలుగా తన పరిశీల కొనసాగించవచ్చు తెలిసిన దాని నుండి తెలియని దాన్ని కనుక్కోవడం, ఒక విషయాన్ని నిరూపించడం, ఆకస్మాత్తుగా నమూనా ఎంపీక చేసుకోవడం, పరిస్థితిని బట్టి కొంత భాగాలు ఎంపిక చేసుకునే అవకాశం ఉంటుంది. ఈ సందర్భంగా



మాట్లాడుతూ కేస్ స్టడీ అనేది పరిశోధనలో చాలా ప్రాముఖ్యత కలిగినదని తెలియజేశారు అనగా ఒక వ్యక్తిని గాని సంఘాన్ని గాని సమూహంలో ఉన్న కొంతమందిని గాని నిర్ధారించుకొని వారి నుండి ఇంటర్వ్యూ రూపంగా లేదా క్వషనరీ రూపకంగా సమాధానాలు రాబట్టి ఆ పరిశోధనను పూర్తి చేసే అవకాశం ఉంటుంది వాస్తవంగా జీవన సమస్యలను లోతుగా అర్థం చేసుకొని వాటి మీద క్రమ పద్ధతిలో పరిశోధన చేయగలిగితే నిజమైన ఫలితాలను రాబట్టవచ్చు ఒక సందర్భంలో పరిశోధన అనేది ప్రయోగాత్మకంగా పూర్తి సమయాన్ని వెచ్చించి చేయవలసిన అవసరం కూడా ఉంటుంది వివరనాత్మకంగా చేయవచ్చు లేదా అన్వేషణాత్మకంగా చేయవచ్చు అన్వేషణాత్మకంగా అంటే ఏ అంశాన్ని అయితే ఏ వ్యక్తులనైతే ఏ గుంపును అయితే నిర్ధారించుకున్నామో వారి నుండి మనకు కావలసిన పరిశోధన ఫలితాన్ని రాబట్టవచ్చు అసలు నమూనా పద్ధతిని ఎలా ఎన్నుకోవాలంటే మీ పరిశోధనకు సమానికరణ అవసరమైతే , లోతైన విశ్లేషణ అధ్యయనం చేయాలంటే, ఏ అంశాన్ని ఐతే మీరు పరిశీల కోసం ఎన్నుకుంటారో అంశం మీద ఒక పద్ధతి ప్రకారం పరిమితులు లక్ష్యాలు విధించుకునే పరిశోధన చేయగలిగితే ఫలితాలను నిష్పాక్షికంగా రాబట్టవచ్చని ఈ పరిశోధన ఈ సమాజానికి ఒక ఆదర్శవంతమైన సందేశాన్ని ఇచ్చే అవకాశం కూడా మీరు కల్పించవచ్చని అందుకే మీ పరిశోధన అటువైపు కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ అవగాహన క్లాసులలో రాజనీతి శాస్త్ర అధ్యాపకులైన డాక్టర్ గడ్డం కృష్ణయ్య బి ఓ ఎస్, డాక్టర్ వడ్లకొండ సత్యనారాయణ, డాక్టర్ వాడపల్లి నాగరాజు మరియు రాజనీతి శాస్త్ర రీసెర్చ్ స్కాలర్స్ వివిధ సామాజిక శాస్త్రాలకు సంబంధించిన పరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు.



# రాజన్న కోడెలపై రాజకీయం వద్దు

**10 ఏళ్ల పాలనలో మీరేం చేశారో చెప్పగలరా?**
**గత ప్రభుత్వంలో వేములవాడకి నిధులు ప్రకటించి ఒక్క పైసా కూడా ఇవ్వలేదు?**
**మీ వల్లే కోడెలకు నేడు ఈ దుస్థితి కోడెల మృతిపై మేము వెంటనే స్పందించాం**
**ఆ ఘటనపై చర్యలు తీసుకున్నాం అయినా, బురద రాజకీయం సరికాదు**
**రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ**

హైదరాబాద్: (జై భీమ్ న్యూస్)

రాజన్న కోడెలపై రాజకీయమొద్దని గడిచిన 10 ఏండ్లలో వేములవాడ టెంపుల్ కి సంబంధించి దేవాదాయ శాఖకు సంబంధించి బీఆర్ఎస్ పాలనలో ఏం చేశారో చెప్పగలరా? అని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ సూటిగా ప్రశ్నించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో వేములవాడ టెంపుల్ కి కేసీఆర్ ఇచ్చిన హామీల్లో ఒక్క పైసా కూడా ఇవ్వలేదని ఆమె నిలదీశారు. హామీ ఇచ్చిన నిధులు కేటాయించకపోవడం వల్లనే వేములవాడలో రాజన్న కోడెలకు ఈ దుస్థితి వచ్చిందని ఆగ్రహించారు. నేటి ఈ కోడెల దుస్థితికి పాపం కేసీఆర్ పాలనదేనని అన్నారు. అయితే, కోడెల ఘటన జరిగిన వెంటనే తమ ప్రభుత్వం స్పందించిందని అన్నారు. ఈ విషయంలో తగిన చర్యలు తీసుకోని ముందుకు వెళు తున్నట్టు చెప్పారు. అయినా, ప్రతిపక్ష పార్టీలు ఈ విషయంలో బురద రాజకీయం చేయడం సరికాదన్నారు. శుక్రవారం ఈ మేరకు దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. తమ హయాంలో సక్సెస్ ఫుల్ గా సరస్వతీ పుష్కరాలు నిర్వహించామన్నారు. పుష్కరాలకు 30 లక్షల మంది భక్తులు వచ్చినా ఎక్కడా చిన్న ఇబ్బంది జరగకుండా నిర్వహించామన్నారు. ఇక భద్రకాళి టెంపుల్ విస్తరణ పనులు కోట్లాది రూపాయలతో చేపట్టామన్నారు. యాదగిరిగుట్ట మీద కేసీఆర్ బొమ్మలను చెక్కించుకున్న వాళ్ళకి అసలు దేవుళ్ళ విషయంలో మాట్లాడే అర్హత ఉందా అని సురేఖ ప్రశ్నించారు. యాదగిరిగుట్టకి తాము రూ. 63 కేజీల బంగారంతో గోపురం తాపడం చేయించామన్నారు. సామూహిక కోటి దిపోత్సవం, పలు నదీ హారతి కార్యక్రమాలు, కాళేశ్వరం, యాదగిరిగుట్టలకు మహా కుంభాభిషేకం చేశామన్నారు. అసలు గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ కార్యక్రమాలు ఏనాడైనా చేశారా? దేవాదాయ శాఖలో డెవలప్మెంట్ యాక్టివిటీ జరిగిందా అంటూ నిలదీశారు. కాగా, ఇటీవల కాలంలో మన రాష్ట్రంలో జరుగుతున్న రాజకీయ పరిణామాలపై బీఆర్ఎస్ నాయకుల మాటలు, స్పందనలు చూస్తే చాలా హాస్యాస్పదంగా ఉన్నాయన్నారు. అవి చూస్తే తనకు ఒకటే గుర్తుకు వస్తుందని అన్నారు. "పాము శివుడిపై ఒట్టేసిందట ఇంకెవరిని కాటు వేసి చంపనని%ా% ఒక రాబంధు మాట ఇచ్చిందట... ఇంకెప్పుడూ చచ్చిన పశు వులను పీక్కు తిననని%ా% ఒక పులి పశ్చాత్తాపం ప్రకటించిదట... తోటి జంతువులను సంహారించనని%ా% ఈ కట్టుకథలు.... కల్వకుంట్ల కుట్రలను మన తెలంగాణ రాష్ట్ర ప్రజలు వినాలా? విని నమ్మాలా ? అంటూ మంత్రి సురేఖ ప్రశ్నించారు." గత పదేండ్ల పాటు రాష్ట్ర సంపదను ఇష్టారీతిన దోచుకున్న కల్వకుంట్ల దండుపాళ్యం బ్యాచ్ నేడు కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి చెందుతుంటే... విషపురుగులై... విషసర్పాలై... రాబంధులై... ఉద్వేగం పేరుతో మనల్ని ఉన్మాదులను చేసే కుట్రకు పాల్పడుతుండటం బాధాకరమన్నారు. కేసీఆర్ కుటుంబంలో అంతర్గత గొడవలతో బీఆర్ఎస్ నాయకులకు ఏం మాట్లాడాలో.... ఏ విధంగా స్పందించాలో అర్థం కావడం లేదన్నారు. వేములవాడలో గోశాలకు ఈ దుస్థితికి రావడానికి కారణం అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వమే కదా అని బీఆర్ఎస్ నేతలు ఆత్మ సమీక్ష చేసుకోవాలన్నారు. వేములవాడ రాజన్న దగ్గర మొక్కులు మొక్కి రూ.100 కోట్లు ఇస్తానని దేవుడిని మోసం చేసిన ఘనత కేసీఆర్, కేటీఆర్ లది కాదా? అని ఆమె ప్రశ్నించారు. అప్పుడు కేసీఆర్ హామీ ఇచ్చినట్లు వేములవాడకు వంద కోట్లు ఖర్చు పెడితే గోశాల కూడా బాగుపడేది కదా సురేఖ చెప్పుకొచ్చారు. కోడెల మొక్కులు, కోడెలు సమర్పించుకోవటం భక్తుల నమ్మకం, విశ్వాసాలకు సంబంధించిందన్నారు. వాటిని కూడా రాజకీయం చేయటం బీఆర్ఎస్ పార్టీ నీచ రాజకీయానికి, ఆ పార్టీ నాయకుల నీచ మనస్తత్వానికి నిలువెత్తు నిదర్శనమన్నారు. కేసీఆర్ పదేండ్ల అరిష్టపు పాలన ఇప్పటికీ వేములవాడను వెంటాడుతోందన్నారు. ఆ పాపం బీఆర్ఎస్ పార్టీని కూడా వెంటాడుతుందని%ా% అందుకే ఆ పార్టీలో లుకలుకలు తెరపైకి వస్తున్నాయన్నారు. తమ నాయకు రేవంత్ రెడ్డి అన్న సీఎం అయ్యాక వేములవాడకు మాస్టర్ ప్లాన్ ఆమోదించుకున్నామని, వేములవాడ అభివృద్ధికి నిధులు ఇచ్చామన్నారు. రాజన్న టెంపుల్ విస్తరించేందుకు వేగంగా చర్యలు చేపట్టామని గుర్తు చేశారు. ఒక్కో నెలలో భక్తులు ఎక్కువ సంఖ్యలో కోడెలను సమర్పిస్తారని, ఇది అక్కడ అందరికీ తెలిసిందేనని, కొన్నిసార్లు అనారోగ్యంతో ఉన్న కోడెలను భక్తులు ఆలయం వద్ద వదిలేసి వెళుతారని%ా% వాటిని కూడా సంరక్షించిన బాధ్యత ఆలయంపై ఉంటుందని అన్నారు. ఆ క్రమంలో జరిగిన పరిణామాలపై రాద్ధాంతం, రాజకీయం చేయడం శోచనీయమని మంత్రి పేర్కొన్నారు. గోశాలలో కోడెలకు స్థలం చాలని పరిస్థితి వచ్చిందని మంత్రి గుర్తు చేశారు. కోడెలు జబ్బు పడ్డప్పుడు, వాటి సంరక్షణకు 12 మందితో పశువైద్య అధికారుల బృందాన్ని తమ ప్రభుత్వం ఏర్పాటు చేసిందని గుర్తు చేశారు. ప్రతి రోజూ సరిపడేంత పచ్చి గడ్డి అందించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. గోవులను కాపాడాలని, గోశాలలను అభివృద్ధి చేయాలని తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని గుర్తు చేశారు. గత పదేండ్లలో ఎప్పుడైనా బీఆర్ఎస్ ప్రభుత్వం గోశాల మీద సమావేశం పెట్టిందో లేదో ఫాంహౌసులో పడుకున్న కేసీఆర్ వచ్చి సమాధానం చెప్పాలని నిలదీశారు. రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ సమీపంలో ఎన్కేపల్లిలో గోశాల ఏర్పాటు చేయాలని ఇటీవలే అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి ఆదేశాలు కూడా జారీ చేశారన్నారు. వేములవాడలో కూడా సువిశాలమైన గోశాల ఏర్పాటు చేద్దామని, అందుకు అవసరమైన స్థలాన్ని పరిశీలించాలని ముఖ్యమంత్రి తమకు సూచించారన్నారు. తమ అధికారులు, తామంతా అదే పని మీద ఉన్నారన్నారు. తమ ప్రజా ప్రభుత్వాన్ని నిందించే ముందు బీఆర్ఎస్ పదేండ్ల దుర్మార్గాన్ని, దయ్యాల పాలనపై ఆత్మ విమర్శ చేసుకోవాలని%ా% భక్తుల విశ్వాసాలు, దేవుళ్లపై రాజకీయ కుట్రలు మానుకోవాలన్నారు. ఎములాడ రాజన్న విషయంలో గానీ.... కోడెల విషయంలో గానీ... తమ ప్రభుత్వం వెంటనే స్పందించిందన్నారు. ఘటనపై స్థానిక కలెక్టర్ సందీప్ కుమార్ ఝూను వెంటనే ఘటనాస్థలికి వెళ్ళి పరిశీలించేందుకు ఆదేశాలు ఇచ్చినట్టు చెప్పారు. తీసుకోవాల్సిన చర్యల నిమిత్తం ప్రభుత్వానికి ఆయన నివేదించగా... తాము కోడెల రక్షణకి చర్యలు సైతం తీసుకున్నామన్నారు.

## మడికొండ ఉన్నత పాఠశాలలో బడిబాటతో గ్రామసభ



హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం, పాఠశాల విద్యాశాఖ మార్గదర్శకాలకు అనుగుణంగా శుక్రవారం బడిబాట కార్యక్రమం అధికారికంగా జిల్లాలోని పాఠశాలలు ఉన్న అన్ని గ్రామాలలో గ్రామసభతో ప్రారంభం చేయడం జరిగింది. ఖాజీపేట మండలం మడికొండ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంధ్యారాణి అధ్యక్షతన జరిగిన గ్రామసభకు ముఖ్య అతిధిగా పాఠశాల విద్య ప్రాంతీయ సంయుక్త సంచాలకులు సత్యనారాయణ రెడ్డి హజరు కావడం జరిగింది. ఉపాధ్యాయులు తల్లిదండ్రులు, గ్రామపెద్దలు, అంగన్వాడి టీచర్స్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు, మహిళా సంఘ సభ్యులు, యువకులు హజరు అయినా ఈ సమావేశంలో ఆర్జెడి సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల పిల్లలు చదివే ప్రభుత్వ బడులలో విద్యార్థుల నమోదు సంఖ్య పెంచాలని కోరారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం అన్ని రకాల మౌళిక సదుపాయాలు కల్పిస్తుందని వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఉపాధ్యాయులు తమ పరిధిలో గల ఆవాస ప్రాంతంలో ప్రతీ ఇంటికి తిరిగి ప్రభుత్వ పాఠశాల ప్రత్యేకతలను వివరించి, ప్రభుత్వ బడి పట్ల తల్లితండ్రులకు విశ్వాసం కల్పించాలని సూచించారు. ఈ విద్యాసంవత్సరం విద్యార్థుల కు కృత్రిమ మేధ (ఆర్టిఫిషల్ ఇంటెలేజెన్సీ ). విధానంలో తరగతి బోధన ఉంటుందని దానికి అనుగుణంగా పాఠాలా రూప కల్పన జరిగిందని వివరించారు. లక్షల రూపాయల వ్యయం తో డిజిటల్ తరగతి గదులను ఏర్పాటు చేయటం జరిగిందని చెప్పారు. ఆంగ్ల భాష నైపుణ్యం పెంచడానికి, ఎన్.ఎం.ఎం.ఎస్, గురుకుల, పాలిటెక్నిక్, ఇంజినీరింగ్, మెడిసిన్ వంటి పోటీ పరీక్షల తయారికి ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. పాఠ్య పుస్తకాలు, రాత పుస్తకాలు, కృత్య పుస్తకాలు, మధ్యాహ్న భోజనం, రెండు జతల ఏకరూప దుస్తులు ఇవ్వడం గ్రంధాలయం,ప్రయోగశాల ఏర్పాటు చేయడం జరుగుతుంది అని చెప్పారు. నిర్దేశించిన ప్రణాళిక ప్రకారం బడిబాట కార్యక్రమం నిర్వహించి ప్రభుత్వ బడులలో విద్యార్థుల సంఖ్య పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ మొబిలైజింగ్ అధికారి బద్దం సుదర్శన్ రెడ్డి, మండల విద్యాధికారి మనోజ్ కుమార్, రిటైర్డ్ ప్రొఫెసర్ ఎర్రగట్టు స్వామి ప్రాధమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మల్లారెడ్డి, మాల కొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులు - బాలల అక్రమ నివారణపై అవగాహన సదస్సు

**ఎఫ్ఎంఎం కో ఆర్డినేటర్ సుదర్శన్**



హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్

హసన్ పర్తి మండలంలోని వంగపాడు గ్రామంలో ఎఫ్ఎంఎం సాంఘిక సేవ సమితి మండల కో ఆర్డినేటర్ ఈసంపల్లి సుదర్శన్ ఆధ్వర్యంలో వంగపహాడ్ హెల్త్ అసిస్టెంట్ సంపూర్ణ అధ్యక్షతన ఈ వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు, మానవ, బాల అక్రమ రవాణా నిర్మూలన పై అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సందర్భంగా మహిళలను ఉద్దేశించి వంగపాడు హెల్త్ సబ్ సెంటర్ ఎంపిహెచ్ఎ సంపూర్ణ మాట్లాడుతూ వంగపాడు గ్రామంలో పరిశుభ్రతతో పాటుగా పర్యావరణాన్ని శుభ్రంగా ఉంచుకొని దోమలు చేరకుండా నీళ్ల మీద ఇంటి లోపల ఉన్న కూలర్లు, ఫ్రిజ్లులో అలాగే డ్రమ్ముల మీద నీళ్లు ఉన్న ప్రదేశాన్ని నీట్ గా ఉంచుకోవాలని చేతులను ఎప్పటికీ శుభ్రం చేసుకోవాలని ప్రస్తుత కాలంలో కోవిడ్- 19 కరోనా వైరస్ మళ్ళీ వ్యాప్తి చెందుతుందని దేశవ్యాప్తంగా వార్తాపత్రికల ద్వారా తెలుసుకుంటున్నాం. కాబట్టి ఇంటి నుంచి బయటకు వెళ్లి వచ్చినప్పుడు చేతులను కాళ్ళను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వివరించారు. ఈసంపల్లి సుదర్శన్ మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా వివిధ రూపాలలో వివిధ మార్గాలలో జరుగుతున్నందున ప్రతి విషయంలో తగు జాగ్రత్తలు పిల్లలకు నేర్పించడం కాకుండా సమాజాన్ని మేల్కొల్పి అక్రమ వలస దారుల వలలో చిక్కు కోకుండా చూసుకోవాలని ఎప్పటికప్పుడు పిల్లల ప్రవర్తన మీద తల్లిదండ్రుల పాత్ర ఎంతో ఉంటుందని తెలియజేశారు. మానవ అక్రమరవాణా ఎక్కువగా జరుగుతుందని దీని రూపుమాపి బాల్య వివాహాలు, భ్రూన హత్యలు జరగకుండా ఇతరులకు అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వంగపాడు హెల్త్ అసిస్టెంట్ సంపూర్ణ, హెల్త్ అసిస్టెంట్ సుధాకర్, హెల్త్ అసిస్టెంట్ కోమల, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్ జ్యోతి, తదితరులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ముచ్చర్ల గ్రామ బొడ్రాయి ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న విష్ణు వర్ధన్ రెడ్డి

హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్





హసన్ పర్తి మండలం ముచ్చర్ల గ్రామంలో స్థానిక గ్రామ ప్రజలు ఎంతో ప్రతిష్టతో నిర్వహించుకుంటున్న శ్రీ భూలక్ష్మి శ్రీ మహాలక్ష్మి గ్రామదేవతల విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొని అమ్మవార్లకి గ్రామ దేవతకి ప్రత్యేక పూజలు చేసిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అల్లుడు, రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు విష్ణు వర్ధన్ రెడ్డి. పూజ ఫలితంగా గ్రామంలో అద్భుత ఫలితాలను పొందాలని, పాడి పంట మెండుగా కలగాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా మీడియా అండ్ కమ్యూనికేషన్ చైర్మన్ కేతిడి దీపక్ రెడ్డి,చల్లా అమరేందర్ రెడ్డి ,రాజేష్ ,బోడ జగ్జీవన్,సందీప్ రెడ్డి,కలెబ్ స్థానిక గ్రామ ప్రజలు భక్తులు ఉన్నారు.

## హనుమకొండ ట్రాఫిక్ పోలీసుల వినూత్న ఆలోచన

**సైలెన్సర్లతో భారీ కేటు ఏర్పాటు**

వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్

ఈ మధ్యకాలంలో విద్యార్థులు, యూత్ తమ యొక్క ద్విచక్ర వాహనాలకు అధిక పొల్యూషన్ చేసే సైలెన్సర్లు అమర్చుతున్నారు. అధిక పొల్యూషన్ చేస్తూ పట్టుబడిన వాహనాల నుండి తీసేసిన సైలెన్సర్లతో వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఎదురుగా భారీకెట్ ఏర్పాటు. ఎవరైతే సైలెన్సర్ మార్చి అధిక పొల్యూషన్ చేస్తున్న వారికి ఇది ఒక హెచ్చరిక లాగా పనిచేస్తుంది. సైలెన్సర్లు మార్చి వాహనాలు నడిపే యువతకు, ప్రజలకు మంచి మెసేజ్ వెళుతుందని ఈ వినూత్నమైన ఆలోచన చేశాం. రాబోయే రోజులలో నగరంలోని అనేక కూడళ్ళలో ఏర్పాటు చేస్తాం అని హనుమకొండ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సీతారెడ్డి తెలియజేశారు.




## మంత్రి సీతక్క ఇలాకాలో ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో నిధులు కరువు

**ఏసీలు ఫ్యాన్లు పనిచేయక దోమలు కుడుతున్నాయని భయంతో గర్భిణీ స్త్రీలు ఇంటి దగ్గర నుంచి టేబుల్ ఫ్యాన్లు తెచ్చుకుంటున్నామని వాపోతున్న గర్భిణీ స్త్రీల కుటుంబ సభ్యులు**
**నిధులు లేవని గర్భిణీలు ఉంటున్న గదిలో పనిచేయని ఫ్యాన్లు ఏసీలు**
**గర్భిణీ స్త్రీల కుటుంబ సభ్యులు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోని ఏరియా ఆస్పత్రి సూపర్డెంట్**
**ప్రభుత్వ ఆసుపత్రిలో నిధులు లేవు ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి. అంటూ ఏరియా సూపర్డెంట్ సమాధానం...**
**ఫ్యాన్లు, ఏసీలు,పనిచేయడం లేదని ఏరియా సూపర్డెంట్ కి ఫోన్ చేస్తే అయితే ఏంది. మీరు చెప్తే మేము వినాలా! అంటూ నిర్లక్ష్యం పు సమాధానం**
**ప్రభుత్వ ఆసుపత్రిలో ఇంత నిర్లక్ష్యమా. బాధ్యులైన ప్రభుత్వ ఏరియా సూపర్డెంట్ పై కఠిన చర్యలు తీసుకోవాలి**
**ములుగు మండల అధ్యక్షుడు సానికొమ్ము కొమ్ము రమేష్ రెడ్డి**

ములుగు జిల్లా జై భీమ్ న్యూస్

జిల్లాలలోని ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో గత కొన్ని రోజుల నుంచి గర్భిణీలు ఉంటున్న గదిలో ఫ్యాన్లు ఏసీలు పనిచేయడం లేదని దోమలు కుడుతున్నాయని గర్భిణీ స్త్రీలు వాపోతున్నారు. మంత్రి సీతక్క ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఇంత నిర్లక్ష్యం ఏమిటని గర్భిణీ స్త్రీల కుటుంబ సభ్యులు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీలు ఉంటున్న వార్డులో శుక్రవారం ములుగు టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సాని కొమ్ము రమేష్ రెడ్డి ఆసుపత్రిని సందర్శించి సూపర్డెంట్ తో ఫోన్లో మాట్లాడుతుండగా ఆస్పత్రుల్లో నిధులు లేవు. రాజకీయ నాయకులు చెప్పుతే వినాలా!మీరు ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి అంటూ నిర్లక్ష్యపు సమాధానం ఇస్తూ అయితే ఏంది ఫ్యాన్లు ఏసీలు పనిచేయవు. మీరు చెప్తే మేము వినాలా అంటూ సమాధానం చెప్పి ఫోన్ కట్ చేశాడు. ఏసీలు పనిచేయకపోవడంతో దోమలు కుడుతున్నాయని గర్భిణీ స్త్రీలు ఇంటి దగ్గర నుండి టేబుల్ ఫ్యాన్ తెచ్చుకుంటున్నామని, ఇంత పెద్ద ఆసుపత్రిలో నిధులు లేకపోవడం దుర్మార్గమైన చర్య అని సానికొమ్ము రమేష్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఆకుతోట చంద్రమౌళి, వాంకుడోత్ రాందాస్, పాడియా చంటి, నునావత్ రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.



జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# సమగ్ర వ్యవసాయ విధానంద్వారా అధిక లాభాలు





జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**వరంగల్ జిల్లా జై భీమ్ న్యూస్**

కృషి విజ్ఞాన కేంద్రం మామునూర్ ఆధ్వర్యంలో నిర్వహించిన వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ యాత్ర కార్యక్రమాన్ని చెన్నారావు పేట మండలం అమీన్‌బాద్ గ్రామంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ముఖ్య అతిథిగా పాల్గొని రైతులను ఉద్దేశించి ప్రసంగించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వరంగల్ జిల్లాలోని నర్సంపేట డివిజన్ రైతులు ఒక నెల వరి పంటను ఆలస్యంగా వేస్తున్నారని, ముందుగా వేయాలని సూచించారు. ముఖ్యంగా నీటి వనరులు అందుబాటులో ఉన్న ప్రాంతాల్లో వరిని తొందరగా విత్తడం వలన అధిక దిగుబడి సాధించవచ్చని, తెగుళ్లు, చీడ పీడలప్రభావం తగ్గించవచ్చని అలాగే ముందుగా వరి కోయవచ్చని వివరించారు. అలాగే, సేంద్రీయ వ్యవసాయ పద్ధతులు వాడాలని అలాగే రసాయన ఎరువులు మరియు పురుగుమందుల వినియోగాన్ని తగ్గించాలన్న సూచనలు చేశారు. రైతులు వ్యవసాయంతో పాటు పశుపోషణ,చేపల పెంపకం వంటి అనుబంధ రంగాలను కూడా చేయాలని, సమగ్ర వ్యవసాయ విధానంను అనుసరించాల్సిన అవసరాన్ని జిల్లా కలెక్టర్ వివరించారు. రైతుల ఆదాయాన్ని పెంచడమే కాక, వ్యవసాయాన్ని స్థిరీకరిస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఈ ప్రాంతంలో 1.8 లక్షల క్వింటాళ్ల వరి ధాన్యం సేకరించబడినదని విషయాన్ని వారు మరోసారి గుర్తు చేశారు. అదేవిధంగా, చిన్న తరహా వ్యవసాయ యంత్రాల వాడకం ద్వారా పెట్టుబడి తగ్గించి దిగుబడి పెంచుకోవచ్చని వివరించారు. రైతు ముంగిట్లో శాస్త్ర వేత్తలు అనే కార్యక్రమంలో వికాసిత్ కృషి సంకల్ప అభియాన్ లోని శాస్త్రవేత్తల సలహాలను క్రమం తప్పకుండా పాటించడం ద్వారా అధిక దిగుబడిని సాధించవచ్చని రైతులకు సూచించారు. వికాషిత్ కృషి సంకల్ప్ జిల్లా నోడల్ ఆఫీసర్ డా. రాజన్న ప్రోగ్రాం కో ఆర్డినేటర్, కేవికే మాట్లాడుతూ ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యాలు, కార్యాచరణ అంశాలు గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమం ద్వారా రైతులలో శాస్త్రీయ అవగాహన పెంపొందించి, మెరుగైన వ్యవసాయ పద్ధతులు అమలు చేయడం లక్ష్యమని చెప్పారు. అలాగే డా. తమ్మీ రాజు పశు పోషణ, టీకాలు, పరి శుభ్రమైన పాల ఉత్పత్తి గురించి వివరించారు. జిల్లా వ్యవసాయ అధికారిని అనురాధ ఖరీఫ్ సీజన్లో చేపట్టాల్సిన యాజమాన్య పద్ధతులు, పచ్చి రొట్ట పంటలను సాగు చేయడం నేలలో భూసారం పెరుగుతుందని, అధిక దిగుబడి రకాల గురించి వివరించారు. పశుసంవర్ధక శాఖజాయింట్ డైరెక్టర్, డా. బాలకృష్ణ మాట్లాడుతూ నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ క్రింద ఎవరైనా లోన్ తీసుకొని పశువుల పెంపకం చేపట్టాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో దామోదర్ రెడ్డి ఏడిఏ నర్సంపేట, శాస్త్రవేత్తలు డా. రాజు, శతీష్ చంద్ర, స్థానిక మండల రెవిన్యూ అధికారి ఫణికుమార్, మండల వ్యవసాయ అధికారి గోపాల్ రెడ్డిలతో పాటు రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఏపీలో మెగా డీఎస్సీ పరీక్షలు ప్రారంభం

శుభాకాంక్షలు తెలిపిన బాబు, లోకేశ్
విజయవాడలో కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్



**అమరావతి,జూన్ 6(జై భీమ్ న్యూస్):**

ఏపీలో మెగా డీఎస్సీ పరీక్షలు ప్రారంభమయ్యాయి. పరీక్షా కేంద్రాల్లోకి ఉదయం విడతలో 9 గంటల వరకు అభ్యర్థులను అనుమతించారు. 9.30 నుంచి 12 గంటల వరకు ఎగ్జామ్ ఉండనుంది. ఈ నెల 30 వరకు పరీక్షలు కొనసాగనున్నాయి. ఏపీలో 137, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, ఒడిశా రాష్ట్రాల్లో 17 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు.మెగా డీఎస్సీలో 16,347 ఉపాధ్యాయ పోస్టులకు 3,36,305 మంది అభ్యర్థులు 5,77,675 దరఖాస్తులు సమర్పించారు. మధ్యాహ్నం విడతలో 2 గంటలకు అభ్యర్థులను కేంద్రాల్లోకి అనుమచారు. 2.30 నుంచి 5 గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్నారు. మరోవైపు డీఎస్సీ అభ్యర్థులందరికీ సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ శుభాకాంక్షలు తెలిపారు. మెగా డీఎస్సీలో భాగంగా తొలిరోజు శుక్రవారం నిర్వహించిన పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరిగిన సెషన్-1లో విద్యార్థులు హాజరయ్యారు. ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ నగరంలోని పొట్టి శ్రీరాములు చలవాది మల్లికార్జునరావు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీలోని పరీక్షా కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎలాంటి ఇబ్బందిలేకుండా ప్రశాంత వాతావరణంలో అభ్యర్థులు పరీక్ష రాసేందుకు చేసిన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ నెలరోజుల పాటు జరిగే మెగా డీఎస్సీ పరీక్షలు రాసేందుకు నగరంలో దాదాపు 30 వేల మందికి ఏర్పాట్లు చేశామని, జిల్లా పరిధిలోని పది పరీక్షా కేంద్రాలకు ప్రత్యేకంగా అధికారులను నియమించామని వెల్లడించారు. తాగునీటి సౌకర్యం, వైద్య శిబిరం, నీడ సౌకర్యం వంటివాటిని ఏర్పాటు- చేసినట్లు తెలిపారు. కంప్యూటర్ ఆధారిత పరీక్ష (సీబీటీ) కావడంతో సాంకేతికంగా ఎలాంటి ఇబ్బందులు తెలెత్తకుండా ప్రత్యేక బృందాలతో డెస్క్‌టాప్, పవర్ బ్యాకప్ వంటివాటిని ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరక్కుండా పోలీసు శాఖ భాగస్వామ్యంతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు- చేశామని, పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలుకు చర్యలు తీసుకున్నామన్నారు. ట్రాఫిక్ సమస్యలు ఎదురుకాకుండా ప్రణాళిక ప్రకారం చర్యలుతీసుకోవడం జరిగిందని.. తిరువూరు, మైలవరం వంటి ప్రాంతాలకు ప్రత్యేకంగా బస్సులు ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు.

## చీనాబ్ బ్రిడ్జితో కాశ్మీర్‌లో కొత్త శకం

ప్రధాని మోడీని అభినందించిన చంద్రబాబు

**అమరావతి,జూన్ 6(జై భీమ్ న్యూస్):**

ప్రధాని మోదీ నాయకత్వంలో జమ్మూకశ్మీర్‌లో కొత్త పురోగతి యుగం ప్రారంభమైందని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. సవాళ్లతో కూడిన భూభాగంలో రెండు కీలక ప్రాజెక్టులను విజయవంతంగా పూర్తి చేసి దేశానికి అంకితం చేసిన మోదీని అభినందిస్తున్నట్లు చెప్పారు. చినాబ్ బ్రిడ్జ్.. ప్రపంచంలోనే ఎత్తయిన రైలు ఆర్చ్ వంతెన కాగా.. దేశంలోనే మొట్టమొదటిసారిగా తీగలతో అనుసంధానించిన అంజీ రైల్వే వంతెనను నిర్మించినట్లు వెల్లడించారు. ఉధంపూర్-శ్రీనగర్-బారాముల్లా రైలు లింక్ ఆధ్యాత్మిక పర్యాటకాన్ని మెరుగుపరుస్తుందని, జీవనోపాధి అవకాశాలను సృష్టిస్తుందని అభిప్రాయపడ్డారు. వందేభారత్ రైళ్ల ద్వారా అన్ని వాతావరణ పరిస్థితుల్లో మాతా వైష్ణోదేవి కొలువైన కట్‌ఢా నుంచి శ్రీనగర్ వరకు రైలు కనెక్టివిటీ అందుబాటులో ఉంటుందని తెలిపారు. చీనాబ్ రైల్వే బ్రిడ్జ్ ప్రారంభోత్సవంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా స్పందించారు. ఈ సందర్భంగా కొత్త రైల్వే బ్రిడ్జ్ నిర్మాణంపై ప్రధానికి సీఎం అభినందనలు తెలియజేశారు. ప్రధాని నాయకత్వంలో కొత్త దశ మొదలైందని.. చీనాబ్ రైలు వంతెన ప్రపంచంలోనే ఎత్తైనదంటూ ముఖ్యమంత్రి కొనియాడారు. జమ్మూకాశ్మీర్ అభివృద్ధిలో నూతన అధ్యాయం, ప్రధాని మోడీ నాయకత్వం లో కొత్త దశ మొదలైంది. క్లిష్టమైన భౌగోళిక పరిస్థితుల్లో నిర్మించబడిన అద్భుత నిర్మాణ శైలికి నిదర్శనంగా ఈ కట్టడం నిలుస్తుంది. ప్రపంచంలోనే ఎత్తయిన రైలు వంతెన.. చీనాబ్ రైలు వంతెన. ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన రైలు ఆర్చ్ వంతెనగా గుర్తింపు. భారతదేశంలోనే తొలి కేబుల్-స్టేయిడ్ రైలు వంతెన. అంజి బ్రిడ్జ్ భారతదేశపు మొట్టమొదటి కేబుల్ స్టేయిడ్ రైలు వంతెనగా నిలుస్తుంది. ఉద్యోగ అవకాశాలు పెరిగే అవకాశం ఉంది. ఏ కాలాని-కై-నా అనుకూలమైన రవాణా వ్యవస్థతో వందే భారత్ రైలు.. మాతా వైష్ణవి దేవి కట్రా - శ్రీనగర్ మధ్య నడవనుంది. ఈ నిర్మాణాలు దేశ గౌరవానికి ప్రతీకగా నిలుస్తున్నాయి' అంటూ సీఎం చంద్రబాబు ట్విట్ చేశారు.



## మేఘాలయలో వీడని దంపతులు మిస్టరీ

నవ వధువు సోనమ్ కోసం ముమ్మర గాలింపు
కేసును సీరియస్‌గా తీసుకున్న ప్రభుత్వం

**న్యూఢిల్లీ,జూన్ 6(జై భీమ్ న్యూస్):**

మేఘాలయ మర్డర్ కేసు మిస్టరీ వీడడం లేదు. కొత్తగా పెళ్లయి ఈశాన్య రాష్ట్రమైన మేఘాలయకి హానీమూన్ వెళ్లిన ఇద్దరు కొత్త దంపతుల్ని హత్య, కిడ్నాప్ చేసిన సంగతి తెలిసిందే. భర్త రాజా రఘువంశీని కిరాతకులు కత్తితో పొడిచి చంపి లోయలో పడేశారు. అతని మృతదేహం డ్రోన్ల సాయంతో కనుగొన్నారు. అయితే, నవ వధువు సోనమ్ రఘువంశీ ఆచూకీ మాత్రం ఇప్పటికీ దొరకడం లేదు. మే 24న ఈ దారుణం చోటుచేసుకోగా ఇంకా సోనమ్ ఆచూకీ దొరక్కపోవడంతో ఈ కేసును సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ కి అప్పగించాలని బాధిత కుటుంబీకులు డిమాండ్ చేస్తున్నారు. నవ దంపతులు మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని ఇండోర్‌కు చెందినవారు. రాజా రఘువంశీ, అతని భార్య సోనమ్ అదృశ్యం కావడానికి ఒక రోజు ముందు షిల్లాంగ్ లోని ఒక హోటల్‌లో దంపతులిద్దరూ నడుస్తూ వెళ్తున్న దృశ్యాలు కొత్తగా బయటపడ్డ సిసి ఫుటేజ్‌లో కనుగొన్నారు. ఈ ఫుటేజ్ ఆధారంగా ఈ కేసులో కుట్ర కోణం కూడా ఉందని పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ మర్డర్ మిస్టరీని దర్యాప్తు చేయడానికి ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు- చేసింది మేఘాలయ సర్కార్. మేఘాలయ పోలీసులు దీన్ని హత్య, కిడ్నాప్ కేసుగా నమోదు చేశారు. ఈ జంట అదృశ్యం కావడానికి ముందు హైకింగ్‌కు వెళ్లే సమయంలో సోనమ్ తన ఫ్యామిలీతో మాట్లాడింది. ఇదే ఆమె చేసిన చివరి ఫోన్ కాల్. టూర్ కోసం దంపతులిద్దరూ స్థానికంగా ఒక స్కూటర్‌ను అద్దెకు తీసుకున్నారు. మే 24న తూర్పు ఖాసీ హిల్స్‌లోని సోహ్రారిమ్‌లో ఆ స్కూటర్ పార్క్ చేసి ఉంది. స్కూటర్ దొరికిన ప్రదేశానికి కొంత దూరంలో మే 30వ తేదీన సోమవారం నాడు లోయలో రాజా రఘువంశీ మృతదేహం కనుగొన్నారు. అక్కడే రాజా ఫోన్, అతన్ని చంపడానికి ఉపయోగించినట్లు- భావిస్తున్న కత్తినీ కనుగొన్నారు. ఇది హత్య కేసని స్పష్టంగా తెలుస్తుందని.. రాజా హత్యకు గురయ్యారని అందులో ఎటువంటి సందేహం లేదని తూర్పు ఖాసీ హిల్స్ ఎస్పీ అన్నారు. మేఘాలయ పోలీసులు హత్య కేసు నమోదు చేసి ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేశారు. అయితే, సోనమ్ రఘువంశీ ఆచూకీ ఇప్పటికీ దొరకలేదు. ఆమె కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. దర్యాప్తు సంస్థలూ సెర్చ్ ఆపరేషన్ చేస్తున్నాయి.

## బాల కార్మికులను గుర్తించాలి

అలాంటి వారు ఉంటే విముక్తి చేయాలి - పోస్టర్‌ను ఆవిష్కరించిన కలెక్టర్

**విజయవాడ,జూన్ 6(జై భీమ్ న్యూస్):**

బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మిీశ అన్నారు. స్థానిక కలెక్టరేట్ చాంబర్లో శుక్రవారం కార్మిక, మహిళా శిశు సంక్షేమ శాఖ, చైల్డ్ రైట్స్ అడ్వకసీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనపై రూపొందించిన గోడ పత్రికను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన జిల్లా టాస్క్ పోర్స్ కమిటీ- సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, బాల కార్మిక వ్యతిరేక మాసం సందర్భంగా ఈనెల 30వ తేదీ వరకు కార్మిక, పోలీస్, స్వచ్ఛంద సంస్థలు ,రెవెన్యూ, శాఖల అధికారులు స్పెషల్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించి బాల కార్మికులను గుర్తించాలన్నారు. బాల, కౌమార కార్మిక నిషేధం, నియంత్రణ చట్టం మేరకు 14 సంవత్సరాల లోపు బాలలను, 14 నుంచి 18 ఏళ్ల లోపు వయస్సు వారిని ప్రమాదకర పనుల్లో పెట్టడం నేరమన్నారు. బాలల చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. బాలలను, కౌమార బాలలను, బాల కార్మికులుగా పనిచేస్తున్నట్లు- గుర్తిస్తే ఫోన్:100,1098, 1800 102 7222 టోల్ ఫ్రీ నెంబర్లకు సమాచారం అందించాలని కలెక్టర్ లక్ష్మీశ అన్నారు. గోడ పత్రిక ఆవిష్కరణ కార్యక్రమంలో ఉప కార్మిక కమిషనర్ సి.హెచ్.ఆశారాణి, ఐసిడియస్ పిడి డి. శ్రీలక్ష్మి, డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ యం.రాజేశ్వరరావు, వాసవ్య మహిళామండలి డా. వి.కీర్తి, సి ఆర్ ఏ ఎఫ్ ప్రతినిధి ప్రభాకర్, ఫోరం ఫర్ చైల్డ్ రైట్స్ సభ్యులు ఎ.రమేష్, సహాయ కార్మిక అధికారులు పాల్గొన్నారు.

## ఆర్‌బిఐ రెపోరేటు తగ్గింపు ప్రకటన

స్టాక్ మార్కెట్లో భారీ ఊపు
గరిష్ట లాభాలను అందుకున్న షేర్లు

**న్యూఢిల్లీ,జూన్ 6(జై భీమ్ న్యూస్):**

ఆర్‌బిఐ రెపోరేటు తగ్గింపు ప్రకటనతో భారత స్టాక్ మార్కెట్లు బ్లాక్‌బస్టర్ ఫ్రైడేని చవిచూశాయి. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రెపో రేటు తగ్గింపుతో నిఫ్టీ 25,000 మార్క్ దాటింది. బ్యాంక్ నిఫ్టీ అయితే, ఏకంగా రికార్డు గరిష్ట స్థాయికి చేరుకుంది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఊహించిన దానికంటే ఎక్కువ రెపో రేటు తగ్గింపుతో పాటు నగదు నిల్వ నిష్పత్తి తగ్గింపుతో శుక్రవారం భారత బెంచ్‌మార్క్ సూచీలు మూడవ సెషన్‌లోనూ లాభాలు మూటగట్టుకున్నాయి. ఇక, నిఫ్టీ మూడు వారాల్లో ఉత్తమ ట్రేడ్ డే ను నమోదు చేసింది. శుక్రవారం వారాంతంలో మార్కెట్లు- ముగిసే సమయానికి సెన్సెక్స్ 746.95 పాయింట్లు- లేదా 0.92 శాతం పెరిగి 82,188.99 వద్ద ఉంది. నిఫ్టీ 252.15 పాయింట్లు- లేదా 1.02 శాతం పెరిగి 25,003.05 వద్ద ఉంది. ఇక, నిఫ్టీ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 1.2 శాతం పెరగగా, స్మాల్ క్యాప్ ఇండెక్స్ 0.8 శాతం పెరిగాయి. ఇక, బిఎస్ఇ-లిస్టెడ్ కంపెనీల మార్కెట్ క్యాపిటలైజేషన్ నిన్నటి రూ. 447.5 లక్షల కోట్ల నుండి రూ.451 లక్షల కోట్లకు పెరగడంతో పెట్టుబడిదారుల సంపద ఒక్కరోజులో రూ. 3.5 లక్షల కోట్లకు పైగా పెరిగింది. ఆర్‌బిఐ రెపో రేటును తగ్గించాలనే నిర్ణయం ద్రవ్యోల్బణం తగ్గిస్తుందని అంచనా వేయడం, హోం లోన్స్ ఇచ్చే బ్యాంకు షేర్లకు ఊతం వచ్చింది. దీంతో బ్యాంకింగ్ స్టాక్స్ తోపాటు రియాల్టీ ఇండెక్స్ 4 శాతం పెరిగింది. దీంతోపాటు-, బంగారు రుణాలకు సంబంధించి లోన్-టు-వాల్యూ నిష్పత్తి పరిమితిని 85శాతానికిపెంచుతామని ఆర్‌బిఐ చెప్పడంతో గోల్డ్ ఫైనాన్సింగ్ కంపెనీల షేర్లు 5 నుంచి 7 శాతం వరకూ పెరిగాయి. ఆర్బీఐ తాజా నిర్ణయం.. బ్యాంకింగ్ వ్యవస్థలోకి రూ.2.5 లక్షల కోట్ల లిక్విడిటీ-ని ఇంజెక్ట్ చేయడానికి దోహదపడింది. ఆర్బీఐ.. ఈని దశలవారీగా 100 బేసిస్ పాయింట్లు- తగ్గించి 3శాతానికి తీసుకురావడంతో ఇది సాధ్యమైంది. తద్వారా బ్యాంకుల దగ్గర నగదు నిల్వలు పెరిగి మరిన్ని రుణాలిచ్చేందుకు వీలవుతుంది. ఫలితంగా మార్కెట్లోకి మనీ మరింతగా వస్తుంది. ఇలా ఈ ఏడాది జనవరి నుంచి ఇప్పటి వరకూ ఆర్బీఐ 9.5లక్షల కోట్ల డబ్బును వ్యవస్థలోకి తీసుకువచ్చింది. ఆర్బీఐ తాజా నిర్ణయాలతో నిఫ్టీ బ్యాంక్ ఇండెక్స్ 1.5 శాతం పెరిగి కొత్త రికార్డు గరిష్ట స్థాయి 56,695కి చేరుకుంది. ఆటో, మెటల్, కన్స్యూమర్ డ్యూరబుల్స్, ప్రైవేట్ బ్యాంక్ ఇండెక్స్‌లు ఒక్కొక్కటి 1 శాతానికి పైగా పెరిగాయి. మరోవైపు, మీడియా ఇండెక్స్ 1 శాతం తగ్గింది. నిఫ్టీలో అత్యధికంగా లాభపడిన వాటిలో శ్రీరామ్ ఫైనాన్స్, బజాజ్ ఫైనాన్స్, జెఎస్‌డబ్ల్యు స్టీల్, యాక్సిస్ బ్యాంక్, మారుతి సుజుకి ఉన్నాయి. అయితే హెచ్‌డిఎఫ్‌సి లైఫ్, భారత్ ఎలక్ట్రానిక్స్, టాటా స్టీల్, భారతి ఎయిర్-టెల్, సన్ ఫార్మా నష్టపోయిన వాటిలో ఉన్నాయి. బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ లో 110 కంటే ఎక్కువ స్టాక్‌లు వాటి 52 వారాల గరిష్ట స్థాయిలను తాకాయి. వీటిలో గోద్రేజ్ ఇండస్ట్రీస్, ముత్తూట్ ఫైనాన్స్, బజాజ్ హోల్డింగ్స్, మణప్పురం ఫైనాన్స్, మహారాష్ట్ర స్కూటర్స్, ఃఈ÷ృ ఇండియా, ఆ÷ఖ స్మాల్ ఫైనాన్స్, ఐఉఎఈ ఆఃఈ, ఐఉఎఈ బ్యాంక్, ఫోర్టిస్ హెల్త్‌కేర్, ఉూఎ, ఆర అపోలో, వెల్‌స్పన్ కార్ప్, అబాట్ ఇండియా, అనుపమ్ రసాయన్, భారత్ ఎలక్ట్రానిక్స్, ఆస్ట్రాజెనెకా ఫార్మా, సోలార్ ఇండస్ట్రీస్, లాయిడ్స్ మెటల్స్, మొదలైన స్టాక్స్ ఉన్నాయి.

## దళిత బాలికపై సామూహిక అత్యాచారం

గర్భం దాల్చడంతో వెలుగులోకి దాష్టీకం

**పుట్టపర్తి,జూన్ 6(జై భీమ్ న్యూస్):**

మరో దారుణంవెలుగు చూసింది. మైనర్ బాలికను సామూహిక అత్యాచరంతో గర్భవతిని చేశారు. తొమ్మిదో తరగతి చదువుతోన్న ఓ దళిత బాలికను పలువురు యువకులు మాయ మాటలతో మభ్యపెట్టారు. ఆ క్రమంలో ఆ బాలికపై వారు సామూహిక లైంగిక దాడి చేశారు. ఈ నేపథ్యంలో ఆ బాలిక గర్భవతి అయింది. అయితే ఆ బాలిక ఇటీవల కాలంలో తరచూ తీవ్ర అనారోగ్యానికి గురవుతోంది. దీంతో ఆమెను తల్లిదండ్రులు ఆసుపత్రికి తీసుకు వెళ్లారు. వైద్యులు ఆ బాలికకు వైద్య పరీక్షలు నిర్వహించి.. ఆమె గర్భవతి అని తెలిపారు. ప్రస్తుతం ఆ బాలికకు ఆరో నెల అని వైద్యులు వెల్లడించారు. దీంతో కుమార్తెను నిలదీయడంతో.. జరిగిన సంఘటనను తన తల్లిదండ్రులకు వివరించింది. అనంతరం వారు పోలీసులను ఆశ్రయించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ సంఘటన శ్రీసత్యసాయి జిల్లాలోని రామగిరి మండల పరిధిలోని ఏడుగుర్రాలపల్లి గ్రామంలో చోటు- చేసుకుంది. ఈ ఘటనపై రామగిరి పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ ఘటనకు సంబంధించిన వివరాలను తల్లిదండ్రుల సమక్షంలో ఆ బాలికను పోలీసులు విచారించారు.

# కాళేశ్వరం రిపోర్ట్ త్వరగా బయట పెట్టాలి

**తాత్సారం చేస్తే వదిలే ప్రసక్తి లేదు**
**కంఠంపై తుపాకి పెట్టినా నిజాలే చెబుతా**
**తుమ్మిడిహట్టి వద్ద ప్రాజెక్టుకు మహారాష్ట్ర ఒప్పుకోలే**
**కేబినేట్ ఆమోదం తరవాత త్రీమెన్ కమిటీ వేశారు**
**కాళేశ్వరం నిర్ణయం మొత్తం కెసిఆర్‌దే**
**జస్టిస్ ఘోష్ కమిషన్ విచారణలో ఈటెల వెల్లడి**

**హైదరాబాద్,జూన్ 6(జై భీమ్ న్యూస్):**

కాళేశ్వరం రిపోర్ట్ త్వరగా బయట పెట్టాలని.. రిపోర్ట్ విషయంలో తాత్సారం చేస్తే వదిలే ప్రసక్తి లేదని బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్ అన్నారు. కాళేశ్వరం విచారణ అనంతరం ఎంపీ మీడియాతో మాట్లాడుతూ.. కంఠంపై తుపాకీ పెట్టినా ఈటెల నిజమే మాట్లాడుతారని స్పష్టం చేశారు. ఆర్థిక మంత్రిగా ఉన్నప్పుడు డిజైన్లు, నిర్మాణంతో సంబంధం ఉందా అని కమిషన్ అడిగిందని.. తనకేం సంబంధం లేదని చెప్పానన్నారు. కాళేశ్వరం కార్పొరేషన్‌పై అధికారం ఉండేదా అని అడగ్గా.. తనకు ఎలాంటి అధికారం లేదని చెప్పినట్లు తెలిపారు. కాళేశ్వరం నిర్మాణం క్వాలిటీ– గురించి ఇంజనీర్లు చూసుకోవాలని.. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు హరీష్ నాయకత్వంలో కేబినెట్ సబ్ కమిటీ వేశారన్నారు. మంత్రివర్గ ఉపసంఘం, సీడబ్ల్యూసీ రిపోర్ట్ ఆర్థిక శాఖ ముందు పెట్టారని తెలిపారు. నిజాయితీగా ఉండాలని కోరే పార్టీ బీజేపీ అని ఎంపీ తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు సృష్టికర్త కేసీఆర్ అని ఆయనే చెప్పుకున్నారని.. ప్రాజెక్టు కట్టాలనే ఆలోచన ఆనాటి ప్రభుత్వానిదే అని స్పష్టం చేశారు. కాళేశ్వరంపై నిర్ణయం తీసుకుంది కేసీఆర్ అని.. అప్పుడు ఆయనే బాస్ అన్నారు. 25 ఏళ్ల రాజకీయ జీవితంలో ఏ పార్టీలో ఉన్నా విలువలతో ఉన్నట్లు తెలిపారు. తెలంగాణలో మొట్టమొదటి ఆర్థిక మంత్రిగా పనిచేశానన్నారు. తెలంగాణ సాధించుకుంది నీళ్లు, నిధులు, ఉద్యోగాల కోసమని చెప్పారు. 2006లో తుమ్మిడిహట్టి రూ.16 వేలు ఉంటే 2015లో రూ.38 వేల కోట్లకు పెరిగిందన్నారు. తుమ్మిడిహట్టి దగ్గర కట్టాలని అనుకున్నా మహారాష్ట్ర ఒప్పుకోలేదన్నారు. మూడు బ్యారేజీలు సీడబ్ల్యూసీ రిపోర్ట్, టెక్నికల్ కమిటీ– ఆధ్వర్యంలో కట్టారన్నారు. మూడు బ్యారేజీలు సబ్ కమిటీ, టె–క్నికల్ కమిటీ రిపోర్టు ఆధారంగా కట్టారని వెల్లడించారు. మొదట రూ.63వేల కోట్ల అంచనాతో ప్రారంభం అయితే.. రైతుల డిమాండ్ మేరకు రూ.82 వేల కోట్లకు పోయిందన్నారు. కాళేశ్వరం కార్పొరేషన్ ఏ పర్పస్ కోసం పెట్టారని కమిషన్ ప్రశ్నిస్తే.. కాళేశ్వరం కార్పొరేషన్‌కు ఫైనాన్స్ శాఖకు సంబంధం లేదని చెప్పినట్లు తెలిపారు. 'మా బతుకులో నిబద్ధతతో ఉంది... నా గొంతుపై తుపాకీ పెట్టినా నిజాలే మాట్లాడతా. ఎవరు పిలిచినా ఎక్కడైనా నిజాలే చెప్తా. కొందరు బట్టకాల్చి మీదేస్తే నాకేమీ కాదు' అని అన్నారు. మూడు బ్యారేజీలు రూ.10వేల కోట్ల లోపే అని చెప్పారు. కాళేశ్వరం కమిషన్ రిపోర్ట్‌ను త్వరగా బయటపెట్టాలని.. నిజమైన దోషులు ఎవరో ప్రభుత్వం తేల్చాలని రాజేందర్ డిమాండ్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ అవకతవకలపై పీసీ ఘోష్ కమిషన్ విచారణ కొనసాగుతోంది. శుక్రవారం బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్ కమిషన్ ముందు విచారణకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఓపెన్ కోర్టులో ఈటెలతో అంతా నిజమే చెప్తానని కమిషన్ ప్రమాణం చేయించింది. అనంతరం కమిషన్ ప్రశ్నలు సంధించింది. కమిషన్ ముందు 113వ సాక్షిగా మాజీ మంత్రి హాజరయ్యారు. దాదాపు 40 నిమిషాల పాటు– విచారణ సాగింది. బ్యారేజీల నిర్మాణం, కాలేశ్వరం కార్పొరేషన్, డీపీఆర్‌పై మొత్తం 19 ప్రశ్నలను కమిషన్ సంధించింది. కేబినెట్ నిర్ణయం తీసుకున్న తర్వాతే మూడు బ్యారేజీల నిర్మాణం మొదలుపెట్టామని చెప్పారు. తుమ్మిడిహట్టి వద్ద బ్యారేజీ నిర్మాణానికి మహారాష్ట్ర ఒప్పుకోలేదని తెలియజేశారు. మహారాష్ట్ర ఒప్పుకోకపోవడంతో 150 నుంచి 148 కుదించామన్నారు.

# బనకచర్లపై బిఆర్ఎస్ తరపున సుప్రీంలో కేసు వేస్తాం





**అబద్దాలతో కాలం గడుపుతున్న సిఎం, మంత్రులు**
**ఎపి గోదావరి, కృష్ణాలు దోచుకుంటున్నా కళ్లు తెరవరా**
**కేంద్రంతో పోరాటం చేయకుండా బిజెపి సైలెంట్ అయ్యింది**
**ఉద్యోగులకు డిఎపై కేబినేట్‌లో ఇంతగా చర్చలా**
**ప్రభుత్వం తీరుపై మండిపడ్డ హరీష్ రావు**

**సిద్దిపేట,జూన్ 6(జై భీమ్ న్యూస్):**

అబద్దాలకు బ్రాండ్ అంబాసిడర్ రేవంత్ రెడ్డి అనుకున్నం, కానీ ఆయన్ని మించి తాత అయ్యిండు ఉత్తమ్ కుమార్ రెడ్డి అని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. ఉత్తమ్ అబద్దాలు చూస్తే గోబెల్స్ అనేవాడు ఉంటే ఉరి పెట్టుకునేవాడు అని హరీశ్‌రావు అన్నారు. దుబ్బాకలో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో పాటు– బీజేపీ ఎంపీలపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రాష్ట్ర ప్రభుత్వ కేబినెట్ సమావేశం నిరాశపరిచిందని మాజీ మంత్రి హరీష్ రావువ్యాఖ్యలు చేశారు. ఆరు గ్యారెంటీలను ప్రభుత్వం మరిచిపోయిందన్నారు. గాలి మోటార్‌పై తిరుగుతూ గాలి మాటలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఒక్క డీఏ ఇచ్చేందుకు ముచ్చటగా మూడు కమిటీలు వేశారని... దీనికి కేబినెట్‌లో అయిదు గంటల చర్చ చేశారని వ్యాఖ్యలు చేశారు. ఉద్యోగులను కాంగ్రెస్ ప్రభుత్వం నిట్ట నిలువునా ముంచుతోందన్నారు. తక్షణమే మూడు డీఏలు చెల్లించాలని బీఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తోందన్నారు. ఉద్యోగస్తులపై సర్కార్ కేసులు పెడుతోందన్నారు. ప్రతి గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యదర్శులు అప్పులు తెచ్చి గ్రామాల్లో పనులు నిర్వహిస్తున్నారని తెలిపారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అబద్ధాలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మించిపోయారని వ్యాఖ్యలు చేశారు. ఉత్తమ్ కుమార్ ఏది మాట్లాడినా అబద్దమే అని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో క్రాప్ హాలిడే ప్రకటించిందన్నారు. 65 టీఎంసీల నీటిని ఉపయోగించకుండా చేసింది ఉత్తమ్ అంటూ ఆరోపించారు. నీతి ఆయోగ్ మీటింగ్‌లో ప్రధానిని రేవంత్ రెడ్డి ఎందుకు ప్రశ్నించలేదని అడిగారు. గోదావరి బనకచర్ల కోసం బీఆర్ఎస్ పార్టీ సుప్రీంకోర్టు వెళ్తుందన్నారు. గోదావరి బనకచర్ల మీద బీజేపీ ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. శ్రీశైలం రైడింగ్ ప్రాజెక్టు పనులు నిలిపివేయాలని డిమాండ్ చేశారు. గోదావరి బనకచర్ల ప్రాజెక్టును ఉత్తమ్ కుమార్ రెడ్డి అడ్డుకోవాలన్నారు. కాళేశ్వరం కుప్ప కూలిందని చెప్పే రేవంత్ రెడ్డి గంధమళ్ళకు నీళ్లు ఎక్కడి నుంచి వస్తాయని ప్రశ్నించారు. కాళేశ్వరం కూలిందని కాంగ్రెస్ ప్రభుత్వం గ్లోబల్ ప్రచారం చేస్తోందని మాజీ మంత్రి హరీష్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు.రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పనులను స్టే తెచ్చి ఆపిందే బిఆర్ఎస్, కేసీఆర్ అని హరీశ్‌రావు గుర్తు చేశారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి విజయవాడకు పోయి చంద్రబాబును కలిసి బజ్జీలు తిని వచ్చిండు. అప్పటి నుంచి ఏం మాట్లాడటం లేదు. కృష్ణా నది జలాల్లో రాష్ట్ర చరిత్రలో ఎప్పుడు వాడనంత తక్కువ నీళ్లు వాడింది కాంగ్రెస్ ప్రభుత్వం. ఆంధ్రాకు దాసోహం చేసి, ఖమ్మం, నల్లగొండ, మహబూబ్ నగర్‌లో పంటలను ఎండబెట్టింది కాంగ్రెస్. తాత్కాలిక కేటాయింపుల ప్రకారం, 65 టీ–ఎంసీలు తక్కువ వాడిన చేతగాని దద్దమ్మ ప్రభుత్వం. ఆరున్నర లక్ష ఎకరాలకు నీళ్లు ఇవ్వకపోవడమే, పంట ఎండబెట్టడమే. దీనికి సమాధానం చెప్పు, చెంపేలేసుకొని ముక్కు భూమికి రాయి ఉత్తమ్ కుమార్ రెడ్డి అని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. కేబినెట్‌లో బనకచర్ల గురించి మాట్లాడేందుకు సమయం లేదా? ఇంతకంటే ముఖ్యమైన అంశం ఇంకోటి ఉంటదా? ఐదు గంటలు కమిషన్లు, పర్సెంటీజీలు, హైకమాండ్‌కు పంపే మూటల గురించి మాట్లాడారా? 400 టీఎంసీల గోదావరి జలాలను అక్రమంగా ఏపీ తరలిస్తుంటే గుడ్లు అప్పగించుకొని చూస్తారా? సుప్రీం కోర్టుకు వెళ్లరా, కేంద్ర మంత్రిని కలవరా, నీతి అయోగ్‌లో సీఎం ఎందుకు మాట్లాడలేదు. ఉత్తమ్ కుమార్ రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేస్తున్నట్లు హరీశ్‌రావు పేర్కొన్నారు. అపెక్స్ కమిటి అనుమతి లేకుండా, అంతర్ రాష్ట్ర అనుమతి లేకుండా, గోదావరి ట్రిబ్యునల్ అనుమతి లేకుండా ప్రాజెక్టు కడుతుంటే ఎందుకు మౌనం. చంద్రబాబును ఎదురించే దమ్ము సత్తా లేదా, ఎందుకు లాగులు తడుస్తున్నాయి. ఎందుకు సుప్రీం కోర్టుకు వెళ్లరు, ఎందుకు ప్రధానిని ప్రశ్నించరు. బాధ్యత లేకుండా వ్యవహరిస్తున్నారు. పూర్తిగా ఏపీకి దాసోహం అయిపోయారు. రాష్ట్రం స్పందించకుంటే సుప్రీం కోర్టుకు బిఆర్ఎస్ వెళ్తుందని చెప్పినం. ఇప్పటికీ ఆ మాటకు కట్టు–బడి ఉన్నామని హరీశ్‌రావు స్పష్టం చేశారు. లేఖలు రాసి చేతులు దులుపుకుంటున్నారు. అఖిల పక్షాన్ని కేంద్రం వద్దకు తీసుకువెళ్లాలి, జంతర్ మంతర్ వద్ద ధర్నా చేద్దాం పదండి. కృష్ణా నదిలో న్యాయమైన వాటా కిందకి వదిలింది మీరు, గోదావరి బనకచర్ల కడుతుంటే చేతులు కట్టు–కొని చూస్తున్నది మీరు, శ్రీశైలం రైట్ కెనాల్ లైనింగ్ జరుగుతుంటే ఆపకుండా చూస్తున్నది మీరు, బిఆర్ఎస్ లైనింగ్ పనులు ఆపిస్తే ఇప్పుడు మీరు వచ్చాక మొదలు పెట్టారు. తక్షణం ఆ పనులను నిలిపి వేయించాలని డిమాండ్ చేసారు. రాష్ట్రానికి అన్యాయం జరుగుతుంటే బిజేపీ పెదవి విప్పడం లేదు. గోదావరి బనకచర్ల మీద బిజేపీ నాయకులు, కేంద్ర మంత్రులు ఎందుకు మాట్లాడటం లేదు. రాష్ట్ర ప్రయోజనాలు బిజేపికి పట్టవా? బనకచర్ల ద్వారా తెలంగాణ గోదావరిలో వాటా కోల్పోయే పరిస్థితి? శ్రీశైలం రైట్ బ్యాంక్ కెనాల్ లైనింగ్ పూర్తి అయితే రోజుకు 90వేల క్యూసెక్కుల చొప్పున తరలిస్తారు. బిజేపీ ఎంపీలు, కేంద్ర మంత్రులు కండ్లు తెరవండి. ఏపీ నీటి దోపిడిని అడ్డుకోవాల్సిన కేఆర్ఎంబీ చంద్రబాబు అడుగులకు మడుగులు ఒత్తుతున్నది. శ్రీశైలం రైట్ బ్యాంక్ కెనాల్ లైనింగ్ అక్రమ పనులు ఆపడం లేదు? గోదావరి బనకచర్ల అక్రమ ప్రాజెక్టును ఆపడం లేదని హరీశ్‌రావు ప్రశ్నించారు. గంధమల్ల ప్రాజెక్టు అంటే కాళేశ్వరంలో అంతర్భాగం. కాళేశ్వరం కూలితే గంధమల్లకు నీళ్లు ఎలా వస్తాయి రేవంత్ రెడ్డి. గంధమల్లకు ఎట్ల కొబ్బరి కాయ కొడుతున్నవు. గంధమల్ల, మల్లన్నసాగర్, రంగనాయర్ సాగర్, మిడ్ మానేర్, ఎల్లంపల్లి.. ఇదంతా కాళేశ్వరం కాదా రేవంత్ రెడ్డి. కుప్పకూలింది అని ప్రచారం చేసావు. కాళేశ్వరం కూలితే గంధమల్లకు గోదావరి జిలాలు ఎట్ల వస్తాయి. నువ్వు ఇన్ని రోజులు చేసిన ప్రచారం శుద్ధ తప్పు అని తేటతెల్లమైంది. నువ్వు చేసింది అదంతా గోబెల్స్ ప్రచారం అరని తేలిందన్నారు. మూసీలో గోదావరి నీళ్లు పోస్తా అంటవు, ఎట్ల సాధ్యమైతది రేవంత్ రెడ్డి? అని హరీశ్‌రావు ప్రశ్నించారు.

# బనకచర్లతో తెలంగాణకు అన్యాయం

**హైదరాబాద్,జూన్ 6(జై భీమ్ న్యూస్):**

బనకచర్లతో తెలంగాణకు అన్యాయం జరుగుతోందని తెలంగాణ నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. అంతర్రాష్ట్ర జలవిధానాలకు, జీఆర్ఎంబీ, సీడబ్ల్యూసీ, అపెక్స్ కౌన్సిల్ నిబంధనలకు విరుద్ధంగా బనకచర్ల ప్రాజెక్టు ఉందని ఆక్షేపించారు. ఈ ప్రాజెక్టను తెలంగాణ ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించదని మరోమారు స్పష్టం చేశారు. బనకచర్ల ప్రాజెక్టుపై అభ్యంతరం తెలుపుతూ కేంద్రమంత్రులు సీఆర్‌పాటిల్, నిర్మలా సీతారామన్‌కు లేఖలు రాశామని చెప్పారు. ఏపీ నుంచి ఎలాంటి ప్రతిపాదనలు రాలేదని.. వస్తే అన్ని నిబంధనలు పరిశీలిస్తామని పాటిల్ చెప్పారు. చట్టం ప్రకారం ముందుకెళ్తామని ఆయన హామీ ఇచ్చారు. ఏపీ ఉల్లంఘనలను పూర్తిగా లేఖల్లో వివరించాం. చట్టవిరుద్ధంగా ఏపీకి కేంద్రం సహకరిస్తుందని అనుకోవట్లేదు. తెలంగాణకు అన్యాయం జరిగితే.. ఎంత వర–కై–నా పోరాడుతాం. తెలంగాణ నీటి హక్కుల కోసం రాజీలేని పోరాటం చేస్తాం.. వెనక్కి తగ్గేదేలే. కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ కేంద్రాన్ని ఒప్పించాలి. కృష్ణాలో అన్యాయం జరుగుతుంటే పదేళ్లు భారాస సహకరించింది. ఉమ్మడి ఏపీలో కృష్ణా నీటిలో తెలంగాణ వాటా 724 టీ–ఎంసీలు ఏపీకి వెళితే భారాస హయాంలో 1,254 టీ–ఎంసీలు తరలించారు. కాళేశ్వరానికి వృథా ఖర్చు చేయకుంటే కృష్ణా ప్రాజెక్టులు అన్నీ పూర్తయ్యేవి. తుమ్మిడిహట్టి దగ్గర కాకుండా.. మేడిగడ్డ వద్ద కట్టడం వల్ల రూ.68వేల కోట్లు– కాళేశ్వరం ప్రాజెక్టుకు అదనపు ఖర్చు అయింది. ఏపీకి 512 టీ–ఎంసీలు, తెలంగాణకు 299 టీ–ఎంసీలు చాలని సంతకం చేసింది భారాస ప్రభుత్వం కాదా? కృష్ణా నీళ్లలో అప్పుడు మోసం చేసి ఇప్పుడు భారాస నేతలు నాటకాలు ఆడుతున్నారని మంత్రి ఉత్తమ్ మండిపడ్డారు.

# ఛత్తీస్‌ఘడ్‌లో కొనసాగుతున్న ఎన్‌కౌంటర్లు

**మావోయిస్ట్ మరో అగ్రనేత భాస్కర్ హతం**
**మైలారపు ఆడెల్లు అలియాస్ భాస్కర్‌ది ఆదిలాబాద్**

**రాయ్‌పూర్,జూన్ 6(జై భీమ్ న్యూస్):**

ఛత్తీస్‌గఢ్‌లో వరుస ఎన్‌కౌంటర్లు ఆవోలను హతమారుస్తూనే ఉన్నాయి. ఇప్పటికే జరిగిన వరుస ఎన్‌కౌంటర్లతో మావోయిస్టు పార్టీకి కోలుకోలేని దెబ్బ తగిలింది. తాజాగా రెండోరోజూ ఎన్‌కౌంటర్ జరిగింది. బీజాపూర్ జిల్లాలోని నేషనల్ పార్క్ అటవీ ప్రాంతంలో శుక్రవారం భద్రతా బలగాలు, మావోయిస్టులకు మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో మరో కీలక నేత మైలారపు ఆడెల్లు అలియాస్ భాస్కర్ మృతిచెందారు. ఆడెల్లు స్వస్థలం ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండలం పొచ్చెర గ్రామం. భాస్కర్ కేంద్ర కమిటీతోపాటు– రాష్ట్ర కమిటీకి కార్యదర్శిగా పని చేస్తున్నారు. అతి తక్కువ సమయంలోనే రాష్ట్ర కమిటీ స్థాయికి భాస్కర్ ఎదిగారు. తెలంగాణ, ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టుల రిక్రూట్‌మెంట్‌లో ఆయన కీలక పాత్ర పోషించారు. అతడి తలపై రూ.25లక్షల రివార్డు ఉంది. ఈ ఎన్‌కౌంటర్ జరిగిన ఘటనా స్థలంలో ఏకే 47తోపాటు పలు ఆయుధాలను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని సమాచారం. కాగా మావోలు, భద్రతా దళాల మధ్య ఇంకా ఎదురుకాల్పులు కొనసాగుతున్నాయి. గురువారం నేషనల్ పార్క్ అటవీ ప్రాంతంలో మావోయిస్టులు ఉన్నారంటూ భద్రతా బలగాలకు సమాచారం అందింది. దీంతో ఈ ప్రాంతంలో భద్రతా బలగాలు, పోలీసులు కూంబింగ్ చేపట్టాయి. ఈ విషయాన్ని మావోయిస్టులు పసిగట్టారు. కూంబింగ్ నిర్వహిస్తున్న భద్రతా బలగాలపైకి కాల్పులు జరిపారు. దీంతో వారు ఎదురుకాల్పులకు దిగారు. ఈ కాల్పుల్లో మావోయిస్టు అగ్రనేత సుధాకర్ మరణించారు. అతడి తలపై రూ. కోటి రివార్డు ఉన్న సంగతి తెలిసిందే. ఇదే ఎన్‌కౌంటర్‌లో పలువురు మావోయిస్టు సైతం మృతిచెందిన విషయం విదితమే. ఇదే ప్రాంతంలో భారీగా ఆయుధాలను సైతం భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. మరోవైపు వచ్చే ఏడాది మార్చి నాటికి దేశంలో మావోయిస్టులను నిర్మూలించేందుకు ఆపరేషన్ కగార్ పేరుతో కేంద్రం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. అందులో భాగంగా ఛత్తీస్‌గఢ్‌లో జరిగిన పలు ఎన్‌కౌంటర్‌లలో ఇప్పటికే వందలాది మంది మావోయిస్టులు మృతి చెందారు. అలాగే ప్రభుత్వం ఎదుట మరికొంతమంది మావోయిస్టులు లొంగిపోయారు. ఇంకొంతమంది మావోయిస్టులను పోలీసులు అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే.

# ఆత్మహత్య చేసుకున్న వైకాపా నాయకుడు

**కుటుంబాన్ని ఫోన్‌లో పరామర్శించిన జగన్**
**కుటుంబానికి అండగా ఉంటానని హామీ**

**అమరావతి,జూన్ 6(జై భీమ్ న్యూస్):**

ఆత్మహత్య చేసుకున్న వైఎస్సార్సీపీ నాయకుడు నారాయణరెడ్డి కుటుంబాన్ని మాజీ సీఎం వైఎస్ జగన్ ఫోన్లో పరామర్శించారు. పార్టీ క్రమశిక్షణ సంఘం ఛైర్మన్, మైదుకూరు మాజీ ఎమ్మెల్యే రఘురామిరెడ్డి ఫోన్ నుంచి కుటుంబ సభ్యులతో మాట్లాడారు. నారాయణరెడ్డి ఆత్మహత్యకు కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఖాజీపేట మండలం దుంపలగట్టుకు చెందిన నారాయణరెడ్డిపై అక్రమంగా గంజాయి కేసు పెట్టి జైలుకు పంపడంతో పరువు పోయిందని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. అరెస్టు సమయంలో డబ్బులు ఇవ్వకపోవడంతో పోలీసులు తీవ్రంగా హింసించారని వైఎస్ జగన్‌కు కుటుంబ సభ్యులు తెలిపారు. పూలు అమ్ముకుని జీవించే నారాయణరెడ్డి మరణంతో భార్య, ఇద్దరి పిల్లల భవిష్యత్తు అంధకారంలోకి మారింది. అధైర్య పడవద్దని కుటుంబ సభ్యులను వైఎస్ జగన్ ఓదార్చారు. వారి కుటుంబానికి వైఎస్సార్సీపీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. నారాయణరెడ్డి ఆత్మహత్యకు కారణమైన వారిపై చర్యలు తీసుకునే వరకూ పార్టీ అండగా ఉంటుందని స్పష్టం చేశారు.

# అధికారంలో ఉండగా అన్నీ వెన్నుపోట్లే

**ఇప్పుడు వెన్నుపోటు అంటూ రాజకీయాలా**
**వైఎస్ జగన్ తీరుపై మండిపడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ**

**నంద్యాల,జూన్ 6(జై భీమ్ న్యూస్):**

వైసీపీ హయాంలో అక్రమ కేసులు పెట్టి ప్రజలకు వెన్నుపోటు పొడిచారు... మద్య నిషేధం పేరుతో ప్రజలకు వెన్నుపోటు పొడిచారని అంటూ..వైసీపీ పై ఎమ్మెల్యే భూమా అఖిల ఫైర్ అయ్యారు.. వైసీపీ వెన్నుపోటు దినంతో ప్రజలకు ఏం మెసేజ్ ఇస్తున్నారని ప్రశ్నించారు. నంద్యాలలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. వివేకానంద రెడ్డి హత్య కేసులో సొంత సోదరికి వెన్నుపోటు పొడిచారు.. సొంత చెల్లిని, తల్లిని బయటికి గెంటేసి జగన్ వారికి వెన్నుపోటు పొడిచారు.. రైతులకు, రాష్ట్రానికి ప్రజలకు వెన్నుపోటు పొడిచింది వైసీపీ నాయకులే.. వైసీపీ వెన్నుపోటు పొడిచిందనే ప్రజలు ఓటుతో సమాధానం చెప్పారు.. రఘురామ కృష్ణంరాజును అత్యంత దారుణంగా కొట్టి హింసించి కనీసం మెడికల్ ట్రీట్‌మెంట్ కోసం కూడా సహకరించలేదు.. అమర్నాథ్ గౌడ్ అనే బాబును అత్యంత దారుణంగా పెట్రోల్ పోసి అంటించి చంపినప్పుడు ఏం చేసింది వైసీపి అని ఆమె ప్రశ్నించారు. ఏ రోజు అసెంబ్లీకి రాని వైసీపీ ఎమ్మెల్యేలు కూటమి ప్రభుత్వంలో జీతం తీసుకుంటున్నారని ఎమ్మెల్యే భూమా అఖిల ఆరోపించారు.. వైసీపీ నేతలు నేరాలకు కూడా కులాలు మతాలు తీసుకొస్తున్నారని... ఎంతోమంది ఆత్మహత్య చేసుకుని చనిపోతున్నా పరామర్శించని జగన్ గంజాయి బ్యాచ్ లను పరామర్శించడానికి వెళ్లారని విమర్శించారు.. వైసీపీ ప్రభుత్వంలో పెద్ద ఎత్తున డ్రగ్స్ గంజాయి పట్టు–కున్న ఒక్క మాట కూడా జగన్ మాట్లాడలేదన్నారు. రెడ్ బుక్కును తలుచుకొని జగన్, వైసీపీ నేతలు భయపడుతున్నారని ఎమ్మెల్యే అన్నారు.. తాము ఇంకా బతికున్నాము అని తెలియజేయడానికే వైసీపీ నాయకులు వెన్నుపోటు– దినం ర్యాలీని చేపట్టారా? అని ప్రశ్నించారు.



జై భీమ్ POWER OF PEOPLE



# హరిహర వీరమల్లు మరోమారు వాయిదా

**అధికారికంగా ప్రకటించిన చిత్ర బృందం**

పవన్ కల్యాణ్ హీరోగా నటిస్తోన్న సరికొత్త చిత్రం 'హరిహర వీరమల్లు'. అనుకున్నట్‌ఉలగానే వాయిదా పడింది. ఇప్పటికే ఈ సినిమా పలుమార్లు వాయిదా పడిన విషయం తెలిసిందే. జూన్ 12న ఇది విడుదలవుతుందని భావించిన అభిమానులకు మరోసారి నిరాశ ఎదురైంది. 'హరిహర వీరమల్లు' మరోసారి వాయిదా పడినట్లు టీమ్ మరోఆరు అధికారికంగా ప్రకటించింది. అచంచలమైన ఓపిక, నమ్మకంతో 'హరిహర వీరమల్లు' సినిమాకు తోడుగా నిలిచిన అభిమానులు, శ్రేయోభిలాషులు, సినీ ప్రేమికులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు. గతంలో ప్రకటించిన విధంగా జూన్ 12వ తేదీకి ఈ చిత్రాన్ని మీ ముందుకు తీసుకురావడానికి అవిశ్రాంత ప్రయత్నాలు చేస్తున్నాం. ఎంతో శ్రమించినప్పటికీ వివిధ కారణాల వల్ల ఆ రోజు సినిమాని విడుదల చేయలేకపోతున్నాం. కష్టమైనప్పటికీ తప్పనిసరి పరిస్థితుల్లో ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చింది. పవన్ కల్యాణ్ ఇమేజ్‌ను దృష్టిలోఉంచుకుని దీనిని మరింత గొప్పగా తీర్చిదిద్దాలనేది మా ఆలోచన. ప్రతి ఫ్రేమ్‌పై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ, అద్భుతమైన చిత్రంగా మలిచే ప్రయత్నంలో నిమగ్నమై ఉన్నాం. అందుకే మేము మరికొంత సమయం తీసుకుంటున్నాం. మీ ఎదురుచూపులకు బహుమతిగా గొప్ప చిత్రాన్ని అందిస్తామని హామీ ఇస్తున్నాం అని టీమ్ ప్రకటించింది. సోషల్‌మీడియా వేదికగా జరిగే ప్రచారాలను ఏమాత్రం నమ్మవద్దని కోరింది. సినిమాకు సంబంధించిన విషయాలను తామే అధికారికంగా ప్రకటిస్తామని చెప్పింది. అంతేకాకుండా త్వరలోనే ట్రైలర్ రిలీజ్ కానుందని.. కొత్త విడుదల తేదీని కూడా ప్రకటిస్తామని టీమ్ వెల్లడించింది. హిస్టారికల్ యాక్షన్ మూవీగా ఈ సినిమా సిద్ధమవుతోంది. నిధి అగర్వాల్ కథానాయిక. మొఘల్ సామ్రాజ్యం నేపథ్యంలో సాగే కథ ఇది. కీరవాణి స్వరాలు అందిస్తున్నారు. రెండు భాగాల్లో దీనిని ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు.

# వైవాహిక బంధంలోకి నటుడు అఖిల్



**8న అన్నపూర్ణలో వివాహ విందు**

తన బ్యాచిలర్ లైఫ్‌కు గుడ్‌బై చెప్పేశారు నటుడు అఖిల్ అక్కినేని. శుక్రవారం తెల్లవారుజామున ఆయన వైవాహిక బంధంలోకి అడుగుపెట్టారు. తన ప్రియురాలు జైనబ్ రవ్జీతో ఆయన వివాహం వేడుకగా జరిగింది. హైదరాబాద్‌లోని నాగార్జున నివాసంలో జరిగిన ఈ వివాహ వేడుకకు కుటుంబసభ్యులు, అత్యంత సన్నిహితులు, చిరంజీవి కుటుంబం, రాజమౌళి తనయుడు కార్తికేయ, దర్శకుడు ప్రశాంత్ నీల్, నటుడు శర్వానంద్‌తోపాటు పలువురు సినీ ప్రముఖులు హాజరయ్యారు. నూతన వధూవరులను ఆశీర్వదించారు. దీనికి సంబంధించిన పలు ఫొటోలు, వీడియోలు ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారాయి. జూన్ 8న రిసెప్షన్ జరగనుంది. అన్నపూర్ణ స్టూడియోస్‌లో జరగనున్న ఈ వివాహ విందుకు సినీ, రాజకీయ ప్రముఖులు హాజరుకానున్నారు. దిల్లీకి చెందిన జైనబ్ థియేటర్ ఆర్టిస్ట్ మాత్రమే కాదు, సోషల్‌మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్ కూడా. ఇండియాలోనే కాదు దుబాయ్, లండన్‌లోనూ ఆర్టిస్ట్‌గా ఆమె రాణించారు. రెండేళ్ల క్రితం అఖిల్‌తో మొదలైన పరిచయం కాస్తా ప్రేమగా మారింది. ఇరు కుటుంబాల అంగీకారంతో ఒక్కటయ్యారు. జైనబ్ తండ్రి జుల్ఫీ రవ్జీ, నాగార్జున కుటుంబాల మధ్య కొన్నేళ్లుగా స్నేహబంధం ఉంది. అంతకుముందు అఖిల్ ఎంగేజ్మెంట్ జరిగినా పెళ్లి దగ్గర ఆగిపోయింది.

# అమితాబ్ సినిమాలే మన హీరోలను నిలబెట్టాయ్

**ఆనాటి తెలుగు రీమేక్‌లపై ఆర్జీవీ సంచలన కామెంట్స్**

ఆర్జీవీ ఎప్పటికప్పుడు ఏదో ఒక సంచలన కామెంట్స్ చేస్తూనే ఉంటారు. అది ఎంత పెద్ద వివాదం అయినా ఆయన పెద్దగా పట్టించుకోరు. మరోసారి అలాంటి కామెంట్స్ చేశారు. తాజాగా ఆయన ఓ పాడ్ కాస్ట్ ప్రోగ్రామ్ లో పాల్గొన్నారు. ఇందులో మాట్లాడుతూ.. ఇప్పుడు బాలీవుడ్ ఇండస్ట్రీ పడిపోయింది. మన సినిమాలను వాళ్లు కాపీ కొడుతున్నారు. కానీ ఒకప్పుడు బిగ్ బీ సినిమాలే మన సౌత్‌కు స్ఫూర్తిగా ఉండేవి. అమితాబ్ బచ్చన్ సినిమాలను మన వాళ్లు కాపీ కొట్టేవారు. అప్పట్లో చిరంజీవి, రజినీకాంత్, ఎన్టీరామారావు, ఏఎన్నార్ బిగ్ బీ సినిమాలను రీమేక్ చేసేవాళ్లు. అలా చేయడం వల్లే ఇక్కడ హిట్లు కొట్టి స్టార్ హీరోలు అయ్యారు. బిగ్ బీ వల్లే మన వాళ్లు ఇక్కడ అభిమానులకు దేవుళ్లు అయ్యారు. కానీ 1990లో అమితాబ్ కొంత బ్రేక్ తీసుకోవడం వల్ల మనవాళ్లు అదే మాస్ సినిమాలు తీస్తూ వచ్చారు. చాలా వరకు బిగ్ బీ వల్లే మన సౌత్ లో సినిమా ఇండస్ట్రీక్రి ఆదరణ పెరిగింది. కానీ ఆ విషయాన్ని ఎవరూ ఒప్పుకోరు. ఇప్పుడు బాలీవుడ్ చాలా పడిపోయింది. మన సినిమాలు అక్కడ రీమేక్ అవుతూ మంచి హిట్ కొడుతున్నాయి. పరిస్థితి ఎప్పుడూ ఒకేలా ఉండదు. ఒక్కోసారి ఒక్కో ఇండస్ట్రీ టైమ్ నడుస్తుందని వ్యాఖ్యానించాడు. జంజీర్ మొదలు ముఖద్దర్ కా సికిందర్ వరకు అనేక సినిమాలు తెలుగులో రీమేక్ చేశారు.



# సింగిల్ థియేటర్ల మనుగడకు ప్రమాదం

**ప్రేక్షకులను థియేటర్లకు రప్పిగలగాలి: బన్నీ వాస్**

ప్రస్తుత థియేటర్ల విధానం చూస్తే త్వరలోనే సింగిల్ థియేటర్లు మూతపడడం ఖాయమని నిర్మాత బన్నీ వాస్ ఆందోళన వ్యక్తం చేశారు. తెలుగు చిత్ర పరిశ్రమలో నెలకొన్న తాజా పరిస్థితులను ఉద్దేశించి బన్నీ వాస్ కీలక పోస్ట్ పెట్టారు. నిర్మాతలు, ఎగ్జిబిటర్లు ప్రస్తుతం పర్సంటేజీ విధానంపై కాకుండా ప్రేక్షకులను తిరిగి థియేటర్లకు రప్పించడంపై దృష్టి పెట్టాలన్నారు. థియేటర్లలో విడుదలైన నెలలోపే ఒక చిత్రాన్ని ఓటీటీలోకి తీసుకురావడం వల్ల.. భవిష్యత్తులో సింగిల్ స్క్రీన్ థియేటర్లు భారీస్థాయిలో మూతపడే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు. ఎగ్జిబిటర్లు, నిర్మాతలు గ్రహించాల్సింది, కరెక్ట్ చేసుకోవాల్సింది పర్సంటేజీ విధానం కాదు. ప్రేక్షకులను తిరిగి థియేటర్లకు రప్పించడం ఎలా అన్న విషయాన్ని వాళ్లు పరిగణలోకి తీసుకోవాలన్నారు. ఇప్పుడున్న అర్ధ రూపాయి వ్యాపారంలో నీది పావలా, నాది పావలా అని కొట్టుకోవడం కాదు. మునపటిలా మన వ్యాపారాన్ని రూపాయికి ఎలా తీసుకెళ్లాలి అనేది ఆలోచించాలి. సినిమా విడుదలైన 28 రోజుల్లోపే ఓటీటీకి ఇవ్వాలనే -టె-ండ్ కొనసాగితే రాబోయే నాలుగైదు సంవత్సరాల్లో 90 శాతం సింగిల్ స్క్రీన్స్ మూతపడే ప్రమాదం ఉందన్నారు. ఈ విషయాన్ని పెద్ద హీరోలు కూడా ఆలోచించాలి. మీరు రెండు సంవత్సరాలకు ఒక సినిమా, మూడు సంవత్సరాలకు ఒక సినిమా చేస్తే థియేటర్లకు ప్రేక్షకులు దూరమైపోతారు. ఈ సమయంలో చాలామంది యజమానులు తమ థియేటర్లను నడపలేక మూసేస్తారని బన్నీ వాస్ పేర్కొన్నారు.

